
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



కృష్ణా జిల్లా వార్తలు

శనివారం 24 మే 2025

6 జిల్లాలో టీచర్ల బదిలీల కోలాహలం నెలకొంది. స్కూల్ అసిస్టెంట్ల బదిలీలకు దరఖాస్తు చేసుకునేందుకు శనివారమే తుది గడువుకావడంతో ఉపాధ్యాయులంతా ఆ పనిలో నిమగ్నమయ్యారు.



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

కలిసికట్టుగా పనిచేద్దాం!

కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం

- మచిలీపట్నంలో రెండెకరాల్లో పార్టీ జిల్లా కార్యాలయం
- జిల్లా మినీ మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర 8
- అధికారముందని కొందరు కంచరగాడిదలు ఇష్టానుసారం ప్రవర్తించారు
- ఇప్పుడు వారి పరిస్థితిని చూస్తున్నాం : జిల్లా ఇన్‌చార్జి మంత్రి సుభాష్

బదిలీల జాతర

జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల హడావిడి

- స్కూల్ అసిస్టెంట్ల దరఖాస్తుకు నేడే తుది గడువు
- సాంకేతిక ఇబ్బందులతో సతమతం
- స్కూల్ ఆప్షన్లకు ఇంకా ఖరారు కాని తేదీ

మచిలీపట్నం టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2,680 పాఠశాలల్లో 12,250 మంది టీచర్లు ఉన్నారు. వీరిలో ఐదేళ్ల పూర్తిచేసుకున్న ప్రధానోపాధ్యాయులు, ఎనిమిదేళ్ల పూర్తి చేసుకున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు దరఖాస్తు చేసుకోవాలి. దీనిని అనుసరించి 4,315 మంది టీచర్లు బదిలీకి దరఖాస్తు చేసుకుంటున్నారు. 22 జీవో ప్రకారం, బదిలీ నియంత్రణ చట్టం-2025ను అనుసరించి ప్రభుత్వ, జిల్లా పరిషత్, మిగతా 6లో..



పాయింట్ల లెక్క

సర్వీసు, స్టేషన్, స్పెషల్ పాయింట్లు, ప్రాధాన్యతావర్గం, పనితీరును బట్టి ఉపాధ్యాయులకు కొన్ని పాయింట్లు కేటాయించారు. ఈ బదిలీలకు ఉపాధ్యాయులకు ఐదేసి పాయింట్లు ఇచ్చారు. అయితే వినికిడిలోపం ఉన్న ఉపాధ్యాయులకు 5 పాయింట్లు, అంగవైకల్యం ఉన్న టీచర్లకు 5 పాయింట్లు ఇచ్చారు. 40 ఏళ్ల పైబడిన అవివాహిత మహిళలకు కూడా 7 పాయింట్లు ఇచ్చారు. కాగా, 69 శాతం వైకల్యం ఉన్న ఉద్యోగులకు 7 పాయింట్లు ఇచ్చారు. గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులకు 5 పాయింట్లు ఇచ్చారు. రెండేళ్లుగా స్కౌట్ అండ్ గైడ్స్ నడుపుతున్న టీచర్లకు 2 పాయింట్లు ఇచ్చారు. ఇలా బదిలీల కోసం దరఖాస్తు చేసుకుంటున్న ఉపాధ్యాయులు.. తమ పేర్లలో తప్పులు దొర్లితే సరిచేసుకునేందుకు డీఈవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అనారోగ్యంతో బాధపడే టీచర్లు తమ దరఖాస్తుతో పాటు ఆసుపత్రిలోని నివేదికలను జత చేస్తున్నారు. వాటిని మెడికల్ గ్రౌండ్స్‌కు విచారణకు పంపుతామని డీఈవో రామారావు తెలిపారు. కాగా టీచర్లు దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ వారు కోరుకునే స్కూల్ ఆప్షన్లు ఇంకా ఇచ్చేందుకు ప్రభుత్వం తేదీని ఖరారు చేయలేదు.

అక్రమాలు నిజమే..

వైసీపీ అధికారంలో ఉండగా అడ్డగోలుగా చేసిన అవినీతి వ్యవహారాలు మాజీమంత్రి జోగి రమేశ్ మెడకు చుట్టుకుంటున్నాయి. తాజాగా అగ్రిగోల్డ్ భూముల కుంభకోణం వ్యవహారంలో నిజాలు నిర్ధారణ కావడంతో ఆయన అడ్డంగా బుక్కయ్యారు. ఇక పెడన కేడీసీసీ బ్యాంకులో జరిగిన రుణాలకు సంబంధించిన వివాదం తేలాల్సి ఉంది. తనవారిని రక్షించుకునే ప్రయత్నంలో బ్యాంకు అధికారుల ద్వారా చేయించిన తప్పుల వ్యవహారం కూడా నిర్ధారణ అయితే, ఆయన మరిన్ని చిక్కుల్లో పడే అవకాశం ఉంది.




అనుయాయులకే విక్రయాలు

అగ్రిగోల్డ్ భూములను కబ్జా చేసిన మాజీమంత్రి జోగి రమేశ్ అండ్ కో వాటిని తమ అనుయాయులకే విక్రయించారు. వైసీపీకి చెందిన నేతలే ఏడు ప్లాట్లను కొన్నారు. ప్రహరీ కట్టించే పనులు చేపట్టారు. ఆ తర్వాత ఈ ప్లాట్లను వేరేవారికి విక్రయించటానికి రంగం సిద్ధం చేశారు. ప్రహరీ నిర్మాణ సమయంలో అగ్రిగోల్డ్ యాజమాన్యానికి విషయం తెలిసి కథ అడ్డం తిరిగింది.

అంబాపురం అగ్రిగోల్డ్ భూముల్లో బుక్కైన మాజీమంత్రి జోగి రమేశ్

- వైసీపీ హయాంలో అడ్డగోలుగా అవినీతి
- మంత్రి హోదాలో అధికారులతో సమావేశం
- లేని భూమిని కొని.. అగ్రిగోల్డ్ భూములపై కన్ను
- సహకరించిన రెవెన్యూ అధికారులు
- భూములు కొన్నది కూడా జోగి అనుయాయులే..
- తాజా జాయింట్ ఇన్స్పెక్షన్‌లో నిజనిర్ధారణ
- ఇక పెడన కేడీసీసీ బ్యాంకు కేసుపై దృష్టి



గురువారం అంబాపురంలో ఉమ్మడి సర్వే

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : వైసీపీ ప్రభుత్వ హయాంలో అగ్రిగోల్డ్ భూముల వివాదంలో తెర ముందు తన కుటుంబ సభ్యులను పెట్టి, తెరవెనుక మాత్రం జోగి రమేశ్ అన్నీ తానై వ్యవహారం నడిపించారు. కుమారుడు జోగి రాజీవ్, సోదరుడు జోగి వెంకటేశ్వరరావును ముందు పెట్టి జరిపిన ఈ అవినీతిలో అడ్డంగా బుక్కయ్యారు. అంబాపురంలోని ఈ భూదందా కోసం ఏకంగా ఒక టీమ్ పనిచేసింది. లేని భూమిని అమ్మేందుకు తన అనుచరుడి కుటుంబాన్ని అడ్డు పెట్టుకున్నారు. రెవెన్యూలో రూరల్ మండల సర్వేయర్, అప్పటి స్థానిక వీఆర్వోతో కథ నడిపించారు. రిజిస్ట్రేషన్ శాఖలో ఒక డాక్యుమెంట్ రైటర్‌తో పాటు ఏకంగా సబ్ రిజిస్ట్రార్‌నే బుట్టలో వేసుకున్నారు. ఆ తర్వాత భూములను కొనేవారిని కూడా ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా కూడా ఎవరి పాత్ర వారు పకడ్బందీగా ప్లాన్ చేసుకోవడంతో నకిలీ రిజిస్ట్రేషన్లు జరిగిపోయాయి.

సర్వే నెంబర్ 88లో ఇలా..

అంబాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 88లో ఉన్న భూమి ఎప్పుడో చేతులు మారింది. ఈ భూమిలో అమ్మటానికి ఏమీ లేదు. చివరి యజమాని విక్రయిస్తే తప్ప అమ్మటానికి సాధ్యపడదు. సర్వే నెంబర్ 88లో ఉన్న ఈ భూమిని జోగి రమేశ్ మిగతా 6లో..

తెలియక మోసపోయారట..!

జోగి రమేశ్ కుటుంబం నుంచి ప్లాట్లు కొన్నవారు గురువారం రెవెన్యూ, సీఐడీ, ఏసీబీ అధికారులు చేసిన సంయుక్త తనిఖీ వద్దకు వచ్చి మొసలి కన్నీరు కార్చారు. ప్లాట్లను తాము కొని మోసపోయామని చెప్పారు. ఈ భూముల వెనుక కథ తమకు తెలియదని, భూములకు మట్టి చదును చేసుకుంటున్నపుడు కూడా ఎవరూ అభ్యంతరం పెట్టలేదని, అందుకే తాము కొన్నామన్నారు. కాగా, ఈ పరిశీలనకు జోగి రమేశ్‌కు భూములు అమ్మిన మహాలక్ష్మి ప్రాపర్టీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సంస్థ మాత్రం రాలేదు. వీరిని ఇప్పటికే సీఐడీ విడిగా విచారణ చేసినట్టు తెలుస్తోంది. ఇక నివేదిక ఏమి ఇచ్చారో తెలియాల్సి ఉంది.



జీజీహెచ్‌లో ఐసోలేషన్ వార్డు

కరోనా అలెర్ట్

జీజీహెచ్‌లో ఐసోలేషన్ వార్డు సిద్ధం

వైద్య సిబ్బంది కేటాయింపు

- అందుబాటులోకి రాని ఆక్సిజన్ ప్లాంట్లు
- ఇప్పటికైనా వినియోగంలోకి తెస్తే మేలు

విజయవాడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కొవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వైద్యారోగ్య శాఖ రంగంలోకి దిగింది. ఇందులో భాగంగానే జీజీహెచ్‌లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఐసోలేషన్ వార్డులో బెడ్లను సిద్ధం చేశారు. గతంలో కొవిడ్ వ్యాప్తి చెందిన సమయంలో జీజీహెచ్‌లో చేసిన ఏర్పాట్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో జీజీహెచ్ అధికారులు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందిని కేటాయిస్తున్నారు. తాజాగా కరోనా వ్యాప్తికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో భాగంగానే కొత్త వైరస్ లక్షణాలను వైద్యులు వివరిస్తున్నారు. ఈ వైరస్ సోకిన వారిలో దగ్గు, గొంతునొప్పి, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం, కండ్ల కలక ఉంటాయని చెబుతున్నారు. ఈ లక్షణాలు కనిపించినవారు వైద్యులను సంప్రదించి మందులు వాడటంతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఆక్సిజన్ ప్లాంట్లు వినియోగంలోకి వచ్చేనా?

జీజీహెచ్‌లో కేంద్రప్రభుత్వం గతంలోనే రూ.3 కోట్లతో ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేసింది. అయితే ఇప్పటి వరకు ఈ ప్లాంట్ వినియోగంలోకి రాలేదు. అలాగే, జీజీహెచ్‌కు అనుబంధంగా ఉన్న సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్లాంటును కూడా గత సూపరింటెండెంట్‌తో పాటు ప్రస్తుత సూపరింటెండెంట్ కూడా పట్టించుకోలేదనే ఆరోపణలు వస్తున్నాయి.

రంగాకు మరో రిమాండ్

మైనింగ్ కేసులో కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

విజయవాడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ హయాంలో గన్నవరం, బాపులపాడు మండలాల్లో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అనుచరుడు ఓలుపల్లి మోహనరంగారావు అలియాస్ రంగాకు కోర్టు రిమాండ్ విధించింది. రంగా ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో వేర్వేరు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కొద్దిరోజుల క్రితమే రెండు కేసుల్లో బెయిల్ మంజూరైంది. మిగిలిన కేసుల్లో బెయిల్ రాకపోవడంతో జైల్లో ఉన్నాడు. వంశీ అధికారంలో ఉండగా, జరిగిన అక్రమ మైనింగ్‌ను విజిలెన్స్ నిగ్గు తేల్చిన విషయం తెలిసిందే. దీనిపై గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు రంగాపై గన్నవరంలోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేశారు. ఈ కోర్టు న్యాయాధికారి సెలవులో ఉండటంతో ఇన్‌చార్జి కోర్టు అయిన విజయవాడలోని మూడో అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో శుక్రవారం హాజరుపరిచారు. జూన్ 6 వరకు రంగాకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

న్యాయవాదికే టోకరా

రూ.19 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

మచిలీపట్నంలో వెలుగుచూసిన ఘటన

మచిలీపట్నం టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నంలో అందరికీ న్యాయ సలహాలిచ్చే ఓ న్యాయవాది వద్ద ఒక సైబర్ నేరస్థుడు ఏకంగా రూ.19 లక్షలు కాజేశాడు. దీనిపై బాధితుడైన న్యాయవాది.. ఆర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీఐ ఏసుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ శుక్రవారం మీడియాతో మాట్లాడి కేసు వివరాలు తెలిపారు. మచిలీపట్నానికి చెందిన ఒక న్యాయవాదిని కొద్దిరోజుల కిందట సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి, డిజిటల్ అరెస్టు చేస్తామని రూ.30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బు ఇవ్వకపోతే ఇబ్బందులకు గురవుతావని బెదిరించారు. తాము కర్ణాటక నుంచి ఫోన్ చేస్తున్నామని, డబ్బు చెల్లించని పక్షంలో మిగతా 6లో..

అర్ధరాత్రి కిక్కుకు ఇక చెక్

మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లపై ఇక నిఘా

- సమయం దాటి అమ్మకాలు సాగిస్తే చర్యలు
- మూడంచెల నిఘాకు అధికారుల నిర్ణయం
- రెండు జిల్లాల్లో తనిఖీ బృందాల ఏర్పాటు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసు, లైసెన్స్ రద్దు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఉదయం 10 గంటలకు తెరుచుకోవాల్సిన బార్లు.. సూర్యోదయానికి ముందే రహస్యంగా ప్రారంభమైపోతున్నాయి. రాత్రి 10 గంటలకు షెటర్ దించేసినా.. పక్కన ఉన్న బడ్డీకొట్లలో విక్రయాలు సాగుతున్నాయి. ఇదీ ఉమ్మడి కృష్ణాజిల్లాలోని కొన్నిచోట్ల పరిస్థితి. లైసెన్సులు పొందినప్పుడు నిబంధనల ప్రకారం షాపులు, బార్లు నిర్వహిస్తామని చెప్పి, తర్వాత ఆదాయం కోసం వాటిని ఉల్లంఘించిన వారికి చెక్ పెట్టాలని ఎక్సైజ్ అధికారులు నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న బార్లు, మద్యం దుకాణాలపై నిరంతర నిఘా కోసం మూడు దశల్లో కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు శనివారం నుంచి రంగంలోకి దిగనున్నాయి.

ప్రత్యేక కమిటీలతో నిఘా

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని బార్ అండ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణాలపై నిరంతర నిఘా కోసం స్టేషన్ హౌస్ ఆఫీసర్ నుంచి డిప్యూటీ కమిషనర్ స్థాయి వరకు మూడు స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేశారు. ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఉంటుంది. దీని తర్వాత ఎక్సైజ్ సూపరింటెండెంట్/అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్థాయిలో రెండో కమిటీ ఉంటుంది. డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో మూడో కమిటీ ఉంటుంది. ఈ కమిటీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, సిబ్బంది ఉంటారు. ఎక్సైజ్ అధికారులు, మిగతా 6లో..



ఎన్టీఆర్ జిల్లాలో 124 మద్యం దుకాణాలు, 122 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. కృష్ణా జిల్లాలో 135 మద్యం దుకాణాలు, 33 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు పనిచేయాలి.

ఆదాయం కోసమే..

బార్ అండ్ రెస్టారెంట్లు ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకు పనిచేయాలి. ఈ వ్యాపారంలో లక్షలాది రూపాయలను పెట్టుబడిగా పెట్టి తక్కువ సమయంలోనే లాభాలను ఆర్జించడం కోసం కొంతమంది వ్యాపారులు అడ్డదారులు తొక్కుతున్నారు. కొంతమంది బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు ఉదయం 6 గంటలకే రహస్యంగా మద్యం అమ్మేస్తున్నారు. మద్యం వ్యాపారులు షాపుల్లో ఉన్న సరుకును బడ్డీకొట్లకు తరలించి అమ్ముతున్నారు.

తిరువూరు వైస్ చైర్‌పర్సన్‌కు

తాత్కాలిక చైర్మన్ బాధ్యతలు

తిరువూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : తిరువూరు నగర పంచాయతీ తాత్కాలిక చైర్‌పర్సన్‌గా వైస్ చైర్‌పర్సన్ వెలుగోటి విజయలక్ష్మికి బాధ్యతలు అప్పగిస్తూ మున్సిపల్ శాఖ ఆదేశాలు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ జి.లో వరాజు శుక్రవారం తెలిపారు. ప్రస్తుత చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి తన పదవికి రాజీనామా చేయడంతో ఈనెల 19న చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహించాలనుకున్నా పూర్తికాలేదు. కోరం లేకపోవడంతో ఆ తర్వాత రోజుకు వాయిదా పడింది. 20వ తేదీ కూడా సభ్యులెవరూ రాకపోవడంతో ఎన్నిక రద్దయ్యింది. ఈ నేపథ్యంలో చైర్‌పర్సన్ ఎన్నిక జరిగే వరకు వైస్ చైర్‌పర్సన్ వెలుగోటి విజయలక్ష్మికి తాత్కాలిక చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు అందాయి.



హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత

- ముందస్తు సమాచారం ఇవ్వలేదని పర్యాటకుల ఆగ్రహం

8

కాలుష్యం.. కట్టడి చేద్దాం 6

- నిర్ధారణ అస్త్రాలతో హెచ్చుతగ్గుల గుర్తింపు



పాపం..పేషెంట్లు! 8

- జీజీహెచ్ ఎముకల వార్డులో టాయిలెట్ల పక్కనే బెడ్లు
- ముక్కులు మూసుకుని వైద్యం చేయించుకుంటున్న రోగులు
- సిబ్బంది నిర్వాకంపై రోగుల బంధువుల ఆగ్రహం

నేడు నగరాలు, పట్టణాల్లో ప్రజలను ఇబ్బందిపెడుతున్న సమస్య వాతావరణ కాలుష్యం. ధ్వని, వాయు కాలుష్యాలు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. గాలి కాలుష్యాన్ని, వాహనాల నుంచి వచ్చే ధ్వని కాలుష్యాన్ని గుర్తించి నిర్ధారించే అస్త్రాలను కాలుష్య నియంత్రణ మండలి విజయవాడలో ప్రదర్శించింది. వ్యర్థాల నిర్వహణ అంశంపై సదస్సులో వివరించారు. అవేంటో తెలుసుకుందాం..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

కాలుష్యం.. కట్టడి చేద్దాం!

» నిర్ధారణ అస్త్రాలతో హెచ్చుతగ్గుల గుర్తింపు



రెస్పిరబుల్ డస్ట్ శాంపలర్



గాలిలో అనేక దుమ్ము, ధూళి కణాలు ఉంటాయి. వాతావరణంలో మార్పులను బట్టి ఈ కణాల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. మానవ జీవితంపై చెడు ప్రభావాన్ని చూపే ఈ కణాలు ఏ స్థాయిలో ఉన్నాయన్న విషయాన్ని రెస్పిరబుల్ డస్ట్ శాంపలర్ తెలియజేస్తుంది. గాలిలో ఉండే పీఎం 10 (పార్టిక్యులేట్ మ్యాటర్) విలువలను గుర్తిస్తుంది. ఎస్వో 2 (సల్ఫర్ డయాక్సైడ్), ఎన్వో 2 (నైట్రోజన్ డయాక్సైడ్), ఎన్‌హెచ్ 3 (అమ్మోనియా) విలువలను తెలియజేస్తుంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్ధేశాల ప్రకారం గాలిలో పీఎం10, 100 మైక్రోగ్రామ్ పర్ మీటర్ క్యూబ్ ఉండాలి. అదే పీఎం 2.5, 60 మైక్రోగ్రామ్ పర్ మీటర్ క్యూబ్ ఉండాలి.

నిర్ధారణ ఇలా..

డస్ట్ శాంపలర్ పరికరంలో మూడు ఇన్‌పింజర్స్(గాజు పరీక్ష నాళికలు)లో కొన్ని రసాయనాల మిశ్రమాన్ని పోసి శాంపలర్‌లో పెడతారు. నాలుగైదు గంటలకు ఒకసారి క్షేత్రస్థాయిలో సిబ్బంది కాలుష్య నియంత్రణ మండలి ప్రయోగశాల నుంచి ఐస్‌బాక్స్‌లో రసాయనాల మిశ్రమాన్ని(సొల్యూషన్) తీసుకెళ్లి మార్చుతారు. 24 గంటల తర్వాత ప్రయోగశాలలో పరీక్షించి పీఎం10 విలువను నిర్ధారిస్తారు. విజయవాడ నగరంలో తొమ్మిది ప్రాంతాల్లో ఈ శాంపలర్స్‌ను ఏర్పాటు చేశారు.

నాయిస్ మీటర్ (ధ్వని కాలుష్యం)



కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం ఇండస్ట్రియల్ ఏరియాలో పగలు 75, రాత్రి 70 డెసిబుల్స్ లోపు ధ్వని ఉండాలి. వాణిజ్యప్రాంతాల్లో పగలు 65, రాత్రి55, నివాస ప్రాంతాల్లో పగలు 55, రాత్రి 45, నిశ్శబ్ద ప్రాంతాల్లో పగలు 50, రాత్రి 40 డెసిబుల్స్ ఉండాలి. నగరాలు, పట్టణాల్లోనే కాకుండా పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో ధ్వని కాలుష్యం ఏ స్థాయిలో ఉందో గుర్తించడానికి ఉపయోగించే పరికరం నాయిస్ మీటర్. దీనినే సౌండ్ లెవల్ మీటర్ అని వ్యవహరిస్తారు. జనావాసాలు, పారిశ్రామిక వాడలు, నిర్మానుష్య ప్రాంతాల్లో ధ్వని కాలుష్యం హెచ్చుతగ్గులను ఈ నాయిస్ మీటర్ ద్వారా గుర్తిస్తారు.

రసాయన సాంద్రతకు.. వీవోసీ

భారీ పరిశ్రమల్లో కొన్నింటిలో బాయిలర్లు ఉంటాయి. మరికొన్నింటిలో రియాక్టర్లు ఉంటాయి. ఆయా పరిశ్రమల్లో తయారయ్యే ఉత్పత్తులకు అవసరమైన రసాయన మిశ్రమాన్ని వాటి ద్వారా పంపుతారు. కొన్ని సందర్భాల్లో ఈ రియాక్టర్లు, బాయిలర్లు పేలిపోవడంతో కార్మికులు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ రియాక్టర్లు, బాయిలర్లలో ఏఏ రసాయనం సాంద్రత ఏ స్థాయిలో ఉందో గుర్తించడానికి వీవోసీ(వాలటైల్ ఆర్గానిక్ కార్బన్) పరికరాన్ని ఉపయోగిస్తారు. పేలుడు జరిగిన తర్వాత ఆ రసాయన మిశ్రమం చెల్లాచెదురైపోతుంది. పీసీబీ సిబ్బంది ఈ పరికరాన్ని ఉపయోగించి పరిశ్రమలో ఉపయోగించిన మిశ్రమంలో ఏఏ రసాయనాలు ఉన్నాయి, వాటి సాంద్రత ఏ స్థాయిలో ఉంది అన్న విషయాలను నిర్ధారిస్తారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలోని 500 మీటర్ల వరకు ఉన్న వాయువులను, రసాయనాలను ఈ పరికరం తీసుకుని, వాటిని విలువలను ట్యాబ్‌లో తెలియజేస్తుంది. ఇందుకోసం ఈ పరికరానికి అనుసంధానంగా ఒక ట్యాబ్ ఉంటుంది.





ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి రీసైకిల్ చేసిన వస్తువులు



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ

టీడీపీతోనే సామాజిక న్యాయం

» ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ

కంకిపాడు, మే 23 (ఆంధ్రజ్యోతి) : సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. పెనమలూరులో మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొనకళ్ల మాట్లాడుతూ, వైసీపీ గత ఐదేళ్ల అరాచక పాలన నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు కూటమి పార్టీల నేతలు విశేష కృషి చేశారన్నారు. రైతులకు న్యాయం చేయగలిన శక్తి మార్కెట్ యార్డు పాలకవర్గానికి ఉంటుందన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. ఎమ్మెల్యే బోడెప్రసాద్ మాట్లాడుతూ, టీడీపీ అంటేనే అభివృద్ధి సంక్షేమం అన్నారు. ఏఎంసీ చైర్మన్ అన్నే ధనయ్య మాట్లాడుతూ, రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ రైతు శ్రేయస్సు కోసం పాటుపడతామని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకర బాబు, జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మీ, సర్పంచ్ బాకి రమణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గం

చైర్మన్ అన్నే ధనరామకోటేశ్వరరావు, వైస్‌చైర్మన్ మల్లంపల్లి కల్యాణి, డైరెక్టర్లు మాబు సుబాని, దండమూడి లక్ష్మి, కుంపటి రమేష్ బాబు, బొక్కా బచ్చులు, కిలారు శ్రీనివాసరావు, సింహాద్రి కృష్ణవేణి, బడుగు సాంబశివరావు, సుంకర శ్రీదేవి, గోగినేని వెంకటరమణ, గుడివాడ సామ్రాజ్యం, వడ్డీ జీవ, పి.రజని.

పరిశ్రమలతో జిల్లా అభివృద్ధి

» ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



విజయవాడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : 'రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువు విజయవాడ.. అటువంటి జిల్లా ఇప్పుడు వెనబడిపోయింది..' అని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే తప్ప జిల్లా ముందుకు సాగడం కష్టసాధ్యమన్నారు. బందరు పోర్టు పూర్తయితే మచిలీపట్నం పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పరిశ్రమలు వస్తే తప్ప అభివృద్ధి చెందడం అసాధ్యమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి ముందే పరిశ్రమలు స్థాపించిన తొలితరం పారిశ్రామిక వేత్తలు ఇక్కడివారేనని, అలాంటి చరిత్ర కలిగిన జిల్లా నేడు మసకబారిపోయిందని విచారం వ్యక్తం చేశారు. ఎన్టీ రామారావు లాంటి మహనీయుడు ఇక్కడి నుంచే పాలన చేశారని గుర్తుచేశారు. ఇక్కడే జన్మించిన పట్టాభి సీతారామయ్య స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో ఏఐసీసీ అధ్యక్షుడు, ఆంధ్రబ్యాంకు నిర్మించిన వ్యక్తిగా చరిత్ర సృష్టించారన్నారు. ఇంతటి గుర్తింపు ఉన్న ప్రాంతం నేటికీ వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో జిల్లాను సీఆర్‌డీఏ పరిధిలోకి తీసుకుని, ప్రతి నియోజకవర్గంలో కొంత భూమిని కేటాయించి ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజధానిని మార్చాలనే ఆలోచన కూడా రాకుండా సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాజధాని నిర్మాణం పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తదితరులు

కానూరులో కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

పెనమలూరు 23 (ఆంధ్రజ్యోతి) : కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ సేవలను అన్నిరంగాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెనమలూరు మండలం కానూరులో బ్యాంకు 34వ శాఖను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్న, మధ్య తరగతి ప్రజలకు బ్యాంకు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ.. అన్ని రంగాల ఖాతాదారులకు సేవలందిస్తూ బ్యాంకు అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో నాగార్జున హాస్పిటల్స్ చైర్మన్ కొడాలి జగన్‌మోహన్‌రావు, బ్యాంకు ముఖ్యకార్యనిర్వాహక అధికారి కె.శ్యామ్ విజయవాడ రీజనల్ మేనేజర్ జాస్తి మురళి, కానూరు శాఖ మేనేజర్ సి.నెహ్రూజీ తదితరులు పాల్గొన్నారు.

బదిలీల జాతర

(5వ పేజీ తరువాయి)

మండల పరిషత్, మున్సిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. బాలికల ఉన్నత పాఠశాలల్లో 50 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పురుష హెడ్‌మాస్టర్లు తప్పనిసరిగా బదిలీ అవుతున్నారు. ఒకే పాఠశాలలో రెండేళ్ల పాటు సర్వీసు పూర్తిచేసిన గ్రేడ్-2 హెడ్‌మాస్టర్లు కూడా బదిలీ అవుతారు. ఇలా గ్రేడ్-2 ఉపాధ్యాయులు 142 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో బదిలీకి 40 మంది, రిక్వెస్టు బదిలీకి 102 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా రెండేళ్లలోపు పదవీ విరమణ చేస్తున్న గ్రేడ్-2 ఉపాధ్యాయులకు సొంత అభ్యర్థనపై బదిలీ ఉండదు. బాలికలపై దుర్వినియోగం కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులకు బాలికల ఉన్నత పాఠశాలలో పోస్టింగ్ ఇవ్వరు. వేరే ప్రాంతానికి బదిలీ చేస్తారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఈ బదిలీ జరగనుంది.

27లోగా ఎస్‌జీటీలకు అవకాశం

సెకండరీ గ్రేడ్ టీచర్లు ఈ నెల 27 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ప్రధానోపాధ్యాయుల ప్రొవిజనల్ సీనియారిటీ జాబితాలను 24న ప్రకటిస్తారు. 27న స్కూల్ అసిస్టెంట్ల ప్రొవిజనల్ సీనియారిటీ లిస్టు, 31న సెకండరీ గ్రేడ్ టీచర్ల సీనియారిటీ లిస్టు ప్రకటిస్తారు. 28న ప్రధానోపాధ్యాయులు వారు కోరుకునే పాఠశాలలకు వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవాలి. స్కూల్ అసిస్టెంట్లు జూన్ 1, 2 తేదీల్లో వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవాలి. సెకండరీ గ్రేడ్ టీచర్లు జూన్ 7 నుంచి 10వ తేదీలోగా వారు కోరుకునే పాఠశాల వెబ్ ఆప్షన్లు ఇస్తారు. పదోన్నతుల అనంతరం ఏర్పడే ఖాళీలకు అనుగుణంగా ఈ బదిలీలు ఉంటాయి.

న్యాయవాదికే టోకరా

(5వ పేజీ తరువాయి)

డిజిటల్ అరెస్టు చేస్తామన్నారు. సైబర్ నేరగాడి వలలో పడిన న్యాయవాది తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమోనని భయపడ్డాడు. ముందుగా రూ.19 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. ఆ మొత్తాన్ని చెల్లించాడు. సైబర్ నేరగాళ్ల పన్నాగమని తెలుసుకున్న న్యాయవాది ఆర్‌పేట పోలీసులను ఆశ్రయించాడు. కాగా, సీఐ మాట్లాడుతూ నెల రోజుల నుంచి మచిలీపట్నంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రిటైరైన ఉద్యోగులను బెదిరించి అకౌంట్లలోని సొమ్మును కొట్టేస్తున్నారన్నారు. చిలకలపూడి స్టేషన్ పరిధిలో రిటైర్డు అధికారి రూ.లక్ష, రిటైర్డు న్యాయశాఖాధికారి రూ.6 లక్షలు, మరో అధికారి రూ.7 లక్షలు డబ్బు కోల్పోయారని చెప్పారు. పోలీసు అధికారుల వేషాలు వేసుకుని వైఫైలో మాట్లాడుతున్నారన్నారు. అలాగే, విద్యార్థులను ప్రలోభపెట్టి, వారితో బ్యాంకు అకౌంట్లను తీసుకుని, బాధితుల నుంచి నగదు వేయించుకుంటున్నారన్నారు. సైబర్ నేరగాళ్ల ఆటలు కట్టించేందుకు తాము కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని, బ్యాంకుల మేనేజర్‌లు.. ఖాతాదారులకు సూచనలు చేసేలా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని సీఐ సూచించారు.

నగరంలో 'గోల్డ్ మెన్' సందడి..



లబ్బీపేట, మే 23 (ఆంధ్రజ్యోతి) : ఆభరణాలు అతివలకే కాదు. మగవారికీ అందాన్ని ఆనందాన్నిస్తాయని చెబుతున్నాడు. ఈ గోల్డ్‌మెన్. నగరానికి చెందిన శివశంకర్ ఒంటిపై కేజీన్నర బంగారు అభరణాలతో శుక్రవారం సందడి చేశాడు. నగరంలో ఓ షోరూం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని సందర్శకులను ఆకట్టుకున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే తనకు బంగారం అంటే ఎంతో ఇష్టం అని, 2020 నుంచి అభరణాలు వేసుకోవడం మొదలు పెట్టానని తెలిపాడు.



షోరూం ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో సంస్థ నిర్వాహకులు

జోయలుక్కాస్ పునఃప్రారంభం

» ప్రారంభించిన మంత్రి రవీంద్ర

లబ్బీపేట, మే 23 (ఆంధ్రజ్యోతి) : వినియోగదారుల నమ్మకాన్ని పొందడంతో పాటు సరికొత్త మోడల్స్‌ను అందిస్తున్న జోయలుక్కాస్ షోరూం నిర్వాహకులు అభినందనీయులని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం విజయవాడ బందర్ రోడ్డులోని షోరూం పునఃప్రారంభంతో పాటు బ్రిలియస్ డైమండ్ జ్యుయలరీ షోరూం ప్రారంభోత్సవానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. షోరూం ప్రారంభం అనంతరం జోయలుక్కాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంథోని జాస్ మాట్లాడుతూ, తమ సంస్థ అత్యుత్తమ శ్రేణి అద్భుతమైన కలెక్షన్‌ను వినియోగదారులకు అందిస్తుందని, ప్రారంభ సందర్భంగా రూ.లక్షకు పైగా విలువైన డైమండ్ జ్యుయలరీ కొనుగోళ్లపై ఖచ్చితమైన బహుమతితో పాటు, 1గ్రాం గోల్డ్ కాయిన్ అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం షోరూం అవరణలో మోడల్స్ డైమండ్ జ్యూయలరీ ధరించి క్యాట్ వాక్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, సంస్థ రిటైల్ డీజీఎం రాజేష్ కృష్ణన్, మార్కెటింగ్ డీజీఎం అనీష్, రీజనల్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆభరణాన్ని ప్రదర్శిస్తున్న మంత్రి రవీంద్ర

వేసవి వారాంతంలో 44 ప్రత్యేక రైళ్లు

రైల్వే స్టేషన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : వేసవి రద్దీని పురస్కరించుకుని ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలను చేర్చడానికి 44 వేసవి రైళ్లను నడుపుతున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 08581 విశాఖపట్నం-ఎస్ఎంవిటి బెంగుళూరు జూన్ నెల 1 నుంచి 29 వరకు ఐదు సర్వీసులు నడుస్తాయి. ప్రతి ఆదివారం ఈ రైలు అందుబాటులో ఉంటుంది. 08582 ఎస్ఎంవిటి బెంగుళూరు-విశాఖపట్నం జూన్ 2నుంచి 30వరకు అందుబాటులో ఉంటుంది. ప్రతి సోమవారం నడిచే ఈ రైలు ఐదు సర్వీసులు నడుస్తుంది. 08547 విశాఖపట్నం-తిరుపతి ప్రతి బుధవారం నడుస్తుంది. జూన్ 4 నుంచి 30 వరకు తొమ్మిది సర్వీసులు నిర్వహిస్తుంది. 08548 తిరుపతి - విశాఖపట్నం ప్రతి గురువారం నడుస్తుంది. జూన్ 5 నుంచి 31వ తేదీ వరకు తొమ్మిది సర్వీసులు ఉంటాయి. 08579 విశాఖపట్నం - చర్లపల్లి ప్రతి శుక్రవారం నడుస్తుంది. జూన్ 6 నుంచి 25వ తేదీ వరకు ఎనిమిది సర్వీసులు ఉంటాయి. 08580 చర్లపల్లి - విశాఖపట్నం ప్రతి శనివారం నడుస్తుంది. జూన్ 7 నుంచి 26వ తేదీ వరకు ఎనిమిది ట్రిప్పులను వేస్తుంది.

సింహపురిలో స్వల్ప మార్పు..

ట్రైన్ నెంబరు 12710 సికింద్రాబాద్-గూడూరు సింహపురి ఎక్స్‌ప్రెస్ సమయాలను స్వల్పంగా మార్చారు. ఈనెల 24న నడిచే ఈ రైలు సమయాన్ని సవరించారు. ఈనెల 24న సికింద్రాబాద్‌లో 1.05 గంటలకు ఈ రైలు బయలుదేరుతుంది.

అక్రమాలు నిజమే..

(5వ పేజీ తరువాయి)

అనుచరుడు అడుసుమిల్లి రామ్మోహన్‌దాస్.. జోగి రాజీవ్, జోగి వెంకటేశ్వరరావుకు చెరో 1,086 చదరపు గజాల చొప్పున విక్రయించినట్టు సృష్టించారు. రామ్మోహన్‌దాస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. ఆయనకు ఓ కంపెనీ ఉన్నట్టు సృష్టించారు. మహాలక్ష్మి ప్రాపర్టీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సంస్థను సృష్టించి, ఆ సంస్థ తమకు భూములు విక్రయించినట్టుగా చూపారు. ఆ స్థలాన్ని ఎవరి దగ్గర నుంచీ కొనలేదు. భూములు తమవని చెప్పుకొంటున్న మహాలక్ష్మి ఇన్వెస్ట్‌మెంట్స్‌కు ఆ భూములు సంక్రమించటానికి ఎలాంటి ఆస్కారం లేదు. పోలవరపు మురళీమోహన్ దగ్గర కొన్నట్టుగా ఆ సంస్థ చెబుతోంది. ఈ భూమి పోలవరపు మురళీమోహన్‌దే. ఆయన తన భూమిని అప్పటి వీజీటీఎం-ఉడా నుంచి ప్లాన్ పొంది, ప్లాట్లుగా చేసి విక్రయించేశారు. ఆ ప్లాట్ల విక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల వివరాలు కూడా రిజిస్ట్రేషన్ శాఖ దగ్గర ఉన్నాయి.

సర్వే నెంబర్ 87లో ఇలా..

మహాలక్ష్మి ప్రాపర్టీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు సంబంధించిన భూమిని కొనుగోలు చేశాక జోగి రమేష్, ఆయన అనుచరులు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలోని తమ వారితో సమావేశమయ్యారు. భూములు అక్రమంగా తీసుకుంది సర్వే నెంబర్ 88లో అయితే, సర్వే నెంబర్ 87లోని అగ్రిగోల్డ్ భూములకు సవరణ రిజిస్ట్రేషన్స్ చేసుకోవటానికి వీలుగా ఈ సమావేశంలోనే నిర్ణయం తీసుకున్నారు. అవి అగ్రిగోల్డ్ భూములని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు తెలుసు. పైగా సీఐడీ అటాచ్‌లో ఉండటం వల్ల ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయకూడదని కూడా తెలుసు. వీటిని రిజిస్ట్రేషన్ చేయాలంటే ఆ భూములకు హక్కు కల్పించేలా ఏదైనా ధ్రువీకరణ చూపించాలి. ఇందులో భాగంగానే ఆ భూమికి హక్కుదారులుగా చెప్పుకోవటానికి నకిలీ ఎఫ్‌లైన్ కాపీని రూపొందించారు. ఇందులో నాటి మండల సర్వేయర్, వీఆర్వో పాత్ర ఉన్నాయి. అప్పటి డిప్యూటీ తహసీల్దార్ కూడా సహకరించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ వివాదంలో వీరిపై అప్పటి కలెక్టర్ ఢిల్లీరావు సస్పెన్షన్ వేటు వేశారు. ఎఫ్‌లైన్ కాపీని తయారు చేశాక.. మిగిలిన పనిని అప్పటి విజయవాడ రూరల్ సబ్ రిజిస్ట్రార్ పూర్తి చేశారు.

పెడన కేడీసీసీ బ్యాంకు వివాదం సంగతేంటి?

పెడనలోని కృష్ణాజిల్లా సహకార బ్యాంకు పరిధిలో రుణాల కుంభకోణంలోనూ జోగి రమేశ్‌కు ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే కేడీసీసీ బ్యాంకు డీజీఎం ప్రభాకర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మచిలీపట్నం కేడీసీసీ బ్యాంకు ఏజీఎం కాగిత రామకృష్ణ, పెడన కేడీసీసీ బ్యాంకు మేనేజర్ ఎం.ఆంజనేయులు, పెడన బ్యాంకు బ్రాంచి సూపర్‌వైజర్ కె.సుధీర్‌తో పాటు మరో ఇద్దరిపై ఈ ఫిర్యాదు అందింది. అప్పట్లో తప్పులకు పాల్పడిన వారిని కాపాడే బాధ్యతను జోగి తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తప్పులు చేసిన వారంతా జోగి రమేశ్‌కు సన్నిహితులు కావటంతో ఆయన జోక్యం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ కేసును మాఫీ చేసేందుకు మంత్రిగా ఉండగానే.. అధికారుల సహాయంతో బాధ్యులకు సంబంధించిన భూమిని జప్తు చేసుకునే స్కెచ్ వేశారు. రూ.4 కోట్ల విలువ చేసే భూమికి ఎక్కువ మార్కెట్ విలువ సర్టిఫికెట్ తీసుకుని జమ చేసుకునేలా చక్రం తిప్పినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారం కూడా సీబీసీఐడీ దర్యాప్తులో ఉంది.

అర్ధరాత్రి కిక్కుకు ఇక చెక్

(5వ పేజీ తరువాయి)

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా జిల్లావ్యాప్తంగా నిత్యం తనిఖీలు చేస్తారు. కృష్ణాజిల్లాలో ఉన్న కమిటీలను ఎన్టీఆర్ జిల్లాకు, ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న కమిటీలను కృష్ణాజిల్లాకు పంపి మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లలో తనిఖీలు చేయిస్తారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత యజమానిపై కేసు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని కమిషనర్‌కు సిఫార్సు చేస్తారు.

బాబోయ్.. భరించలేకున్నాం!

» కలుషిత నీటితో తీవ్ర దుర్గంధం!
» తొమ్మండ్రువాగులోకి ఐడీఏ ఔషధ వ్యర్థాలు
» పంటలు, పశువులకు హానికరం
» పట్టించుకోని పాలకులు, అధికారులు

(జి.కొండూరు, ఆంధ్రజ్యోతి)

కొండపల్లి పారిశ్రామికవాడ (ఐడీఏ)లోని ఔషధ (ఫార్మా), ఇతర కంపెనీల వ్యర్థాలు కట్టుబడిపాలెం వద్ద తొమ్మండ్రువాగులో కలుస్తుండటంతో వాగులో నీరు కలుషితమై తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. వర్షాల సమయంలో వ్యర్థాలను నేరుగా కంపెనీల యాజమాన్యాలు వాగులోకి వదిలేస్తుండటంతో నీరు నల్లని రంగులోకి మారుతోంది. వాగు కట్టుబడిపాలెం, కవులూరు గ్రామాల మీదుగా ప్రవహించి తారకరామా ఎత్తిపోతల పథకం గద్దె కాలువలో కలుస్తుంది. ఈ వాగు ప్రవాహం ఉన్నంత వరకు భరించలేని దుర్గంధంతో కట్టుబడిపాలెం వాసులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. కట్టుబడిపాలెం-కవులూరు, కవులూరు-శాంతినగర్ రోడ్లపై నడవాలంటే ముక్కు మూసుకోవాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు. కలుషిత నీటి వల్ల పంటలు నాశనమవడమే కాక పశువులు అనారోగ్యాల బారిన పడుతున్నాయని, దశాబ్దాలుగా సమస్య వేధిస్తున్నా పట్టించుకునేవారు లేరని గ్రామాల ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ సమస్యపై అనేక మంది ధర్నాలు, నిరసన దీక్షలు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, జిల్లా అధికారులు స్పందించి తొమ్మండ్రువాగులో ఐడీఏ కంపెనీల వ్యర్థాలు కలవకుండా చూడాలని కోరుతున్నారు.



తొమ్మండ్రువాగులో ప్రవహిస్తున్న కలుషిత నీరు

పంటలు నాశనమవుతున్నాయి

\- బొర్రా రమేష్ (రైతు)



తొమ్మండ్రువాగు తీవ్ర దుర్వాసన వస్తున్నది. ఆ నీరే పంటలకు వినియోగిస్తున్నాం. కలుషిత నీటిని వాడటం వల్ల భూములు చౌడు బారిపోతున్నాయి. పంటలు దిగుబడి రావడం లేదు. స్వచ్ఛంగా ఉండే వాగు నీరు నల్లగా నురగలు కక్కుతూ చెడు వాసన వస్తోంది. అధికారులు స్పందించకుంటే రోగాలు తప్పవు.

కలుషిత నీటితో కష్టాలు

\- పాల రాజు



తొమ్మండువాగు పూర్తిగా కలుషితమైంది. వాగునీరు పశువులకు, చేలకు చేటు చేస్తున్నది. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడు లేడు. నీరు తాగిన పశువుల నూడి నిలవడం లేదు. పంటలు పాడవుతున్నాయి. వాగు పక్కన పొలాల్లో దుర్వాసనకు కనీసం కూర్చోలేకపోతున్నాం. పాలకులు స్పందించాలి.



దాసాంజనేయస్వామి గ్రామోత్సవం



హనుమాన్‌జంక్షన్, మే 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక సీతారామదాసాంజనేయ స్వామికి శుక్రవారం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి ఆలయంలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వేడుకల్లో భాగంగా మూడవ రోజు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక రథంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఏపూరు, బాపులపాడు, అప్పనవీడు, సీతారాంపురం, గ్రామాల్లో హరేరామ హరేకృష్ణ నామస్మరణల మధ్య ఊరేగింపు సాగింది.

యోగా సాధనకు కూటమి ప్రభుత్వం కృషి

పెనమలూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర ప్రకటన ద్వారా కూటమి ప్రభుత్వం యోగాను అందరికీ దగ్గర చేయ ప్రయత్నించడం ముదావహమని యోగశక్తి సాధన సమితి చైర్మన్ డాక్టర్ మాకాల సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం కానూరులోని యోగశక్తి సాధన సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యోగాంధ్ర ప్రకటన ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాపట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. యోగాంధ్ర వ్యాప్తికి యోగశక్తి సాధన సమితి మద్దతు ఉంటుందని తెలిపారు.

రైలు ఢీకొని యువతి మృతి

హనుమాన్‌జంక్షన్, మే 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూజవీడు రైల్వే స్టేషన్‌లో రైలు ఢీకొన్న ప్రమాదంలో బాపులపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొట్లూరి కావ్య (24) దుర్మరణం చెందింది. శుక్రవారం స్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా విశాఖపట్నం వైపు వెళుతున్న వందేభారత్ రైలు ఢీకొన్నట్లు ఏలూరు జీఆర్పీ ఎస్సై సైమన్ తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్సై తెలిపారు.

మద్యం షాపుల తనిఖీ

ఉయ్యూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): ఉయూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం షాపులు, బార్‌లను ఎక్సైజ్ సీఐ సీహెచ్ శేషగిరిరావు, ఎస్సై ఎన్. కల్యాణి, విజయవాడ ఎన్‌ఫోర్స్‌మెంట్, సిబ్బందితో కలసి తనిఖీలు చేశారు. నిర్ణీత సమయం దాటి షాపులు తెరచి ఉండలేద ని, ఎమ్మార్పీ మించి మద్యం విక్రయాలు, లూజ్ సేల్స్ జరగడంలేదని తనిఖీలో వెల్లడి అయ్యిందని సీఐ ఈ సందర్భంగా తెలిపారు.

పోటోకాల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఉయ్యూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పోటోకాల్ పాటించకపోవ డంపై జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేసినట్టు ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 14న గండిగుంట పంచాయతీ పరిధిలో జరిగిన రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీపీ చీలి కల్పన, గండిగుంట సర్పంచ్ గెత్తం అనుపమ, ఎంపీటీసీలు బందెల శ్రీనివాస్, గుండె పోతురాజును ఆహ్వానించక పోవడంతో పాటు అక్కడ శిలాఫలకంపై కూడా వారి పేర్లు లేకపోవడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు వెంకటేశ్వరరావు తెలిపారు.



రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో హేలాషారోన్

ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి : ఆర్డీవో

ఉయ్యూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): జూన్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీచేసి ప్రభుత్వానికి మంచి పేరుతేవాలని ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డివిజన్‌లో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించి ప్రజా పంపిణీ వ్యవస్థను విజవంతం చేయాలని సూచించారు. వృద్ధులు, వికలాంగుల కు ఇంటి వద్దకే సరుకులు అందించాలని, గతంలో కన్నా పంపిణీ శాతం మెరుగు పరచాలన్నారు. పీడీఎస్ డీటీ ప్రధాన్, రేషన్ డీలర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉంగుటూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): ఉంగుటూరు విద్యుత్‌సెక్షన్ పరిధిలో 400 కేవీ కొత్త లైన్ల ఏర్పాటు నిమిత్తం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 24 శనివారం నుంచి 28వతేదీ బుధవారం వరకు (ఐదురోజులపాటు) ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్‌సరఫరా నిరవధికంగా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ గుడివాడ డివిజన్ ఈఈ జీబీ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉంగుటూరు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, గారపాడు, పొణుకుమాడు, ఎలుకపాడు, నాగవరప్పాడు, తుట్టగుంట, వెల్దిపాడు, తరిగొప్పుల, వేంపాడు తదితర గ్రామాల్లో ప్రతిరోజూ 7 గంటలపాటు విద్యుత్‌సరఫరా వుండదని తెలిపారు.

తేలప్రోలు విద్యుత్ సెక్షన్ పరిధిలో నేడు

తేలప్రోలు విద్యుత్ సెక్షన్ పరిధిలో 33/11కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని బండారుగూడెం, సీతారాంపురం, నారయ్యఅప్పారావుపేట, తేలప్రోలు, పొట్టిపాడు, ఆత్కూరు, పెదఅవుటపల్లి తదితర గ్రామాల్లో శనివారం ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ గుడివాడ డివిజన్ ఈఈ జీబీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

గుంతలమయం!

- కొద్దిపాటి వర్షానికే కానూరు సూపర్‌విజ్ రోడ్డంతా నీళ్లమయం
- డ్రెయిన్లలో మురుగు రోడ్డుపైనే
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

(పెనమలూరు / ఉయ్యూరు - ఆంధ్రజ్యోతి)

కానూరు ప్రధాన రోడ్డుకు సమాంతరంగా, వంద డుగుల రోడ్డుకు అను సంధానంగా ఉన్న కానూరు సూపర్‌విజ్ రోడ్డులో ప్రయాణం నరకప్రాయంగా మారింది. రోడ్డంతా గోతులమయంగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై గుంతలు నిండిపోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు పక్కన ఉండే డ్రైన్లు నిండి రోడ్డుమీదికి మురుగు ప్రవహిస్తు ఒడడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో స్థానిక శాసన సభ్యులు బోడె ప్రసాద్ ఈ రోడ్డు దుస్థితిని పరిశీలించి రోడ్డుపై మెటీరియల్‌తో గుంతలను పూడ్చించారు. కొద్దికాలం బాగానే ఉన్నా, రోడ్డుపై తిరిగి గుం తలు ఏర్పడ్డాయి. వర్షాలు లేనప్పుడు వాహనాలతో రోడ్డంతా దుమ్ముధూళి నిండి స్థానికులు పలు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో రోడ్డుపై నీళ్ల నిండి ప్రయాణాలు ఇబ్బందికరంగా ఉండడం, వర్షాలు లేనప్పుడు దుమ్ముధూళితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలను పూడ్చించి ఇబ్బందులు తొలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

పెదఓగిరాల్లో ఓవర్‌లోడ్ వాహనాలతో రోడ్డు ధ్వంసం

ఓవర్‌లోడు వాహనాల రాక పోకలతో రోడ్లు గుంతలమయంగా తయారవుతున్నాయి. పెదఓగిరాల పరిధి పొలాల్లో వేస్తున్న రియల్ ఎస్టేట్



పెదఓగిరాల గురవారెడ్డి చెరువు రోడ్డులో ఏర్పడిన గుంతల్లో నిలిచిన వర్షం నీరు



కానూరు సూపర్‌విజ్ రోడ్డులో గుంతలు

వెంచర్లలోకి బండరాళ్లు, రబ్బిష్, ఇతర మెటల్ చేరవేస్తున్న టిప్పర్లు అధికలోడుతో రావడంతో గ్రామం నుంచి గురవారెడ్డి చెరువు రోడ్డు పొడవునా గుంతలు పడి పూర్తిగా ధ్వంసం కాగా, గుంతల్లో వర్షపు నీరు నిలచి చెరువుల్లా కన్పిస్తున్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో వేస్తున్న వెంచర్లకు అధిక లోడుతో వస్తున్న వాహనాలతో పొలాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా పనికిరా కుండా పోతుందని, రానున్న ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు చేసుకునేందుకు ఇబ్బందిపడవలసి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధికలోడు వాహనాలను నియంత్రించి రోడ్డు బాగుచేయించాలని కోరుతున్నారు.

భూసేకరణకు రైతులు సహకరించాలి



గన్నవరం, మే 23 (ఆంధ్రజ్యోతి): రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసే కరణకు రైతులు సహకరిం చాలని గుడివాడ ఆర్డీవో జి.బాల సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని ముస్తాబాద గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం రెవెన్యూ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బాలసు బ్రమణ్యం మాట్లాడుతూ, గ్రామం నుంచి కేసరపల్లి మార్గంలోని రైల్వేగేటుపై నిర్మిస్తున్న రైల్ ఓవర్ బ్రిడ్జి కోసం 1.99 ఎకరాల భూమిని భూసే కరణ ప్రక్రియ ద్వారా తీసుకోవటం జరుగు తుందన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న రైతులు సహకరిస్తే వెంటనే తగిన పనులు చేపడతామని తెలిపారు. భూములిస్తున్న రైతు లతో కలసి రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ మ్యాప్‌ను పరిశీలించారు. పలు వురు రైతులు తమ సమస్యలను, అభ్యం తరాలను వ్యక్తం చేశా రు. వారి వద్ద నుంచి అర్జీలు స్వీకరించి జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. తహసీల్దార్ కె.వెంకట శివయ్య, సర్పంచ్ వేము రాధా కృష్ణ, వీఆర్వో నళిని కుమార్, విలేజ్ సర్వేయర్ సుధీర్, రైతులు గుంటూరు ప్రసాద్, హంస్సేన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించాలి

ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఉయ్యూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు రోగులకు మెరుగైన వైద్యసేవలందించడం సామాజిక బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు. ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో దాతల సాయంతో ఏర్పాటు చేసిన విశ్రాంతిషెడ్డు, వాటర్‌ప్లాంట్, ఇన్వెర్టర్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైద్యులు కేవలం ఉద్యోగులగా కాకుండా రోగులను మానవత దృష్టితో చూడాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం వస్తే మంచి వైద్యసేవలు లభిస్తాయన్న నమ్మకం ప్రజల్లో కల్పించేలా వైద్యులు సేవలందించాలన్నారు. దాతల సాయంతోనే అభివద్ధి సాధ్యమని, ప్రభుత్వ వైద్యశాలల్లో పలు అభివృద్ధి పనులకు సాయం చేసిన దాతలు అభినందనీయులన్నారు.



దాతల సాయంతో ఏర్పాటు చేసిన విశ్రాంతి షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

వైద్యశాల అభివృద్ధికి చైర్మన్ మండవ జయదేవ్ చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. డీసీహెచ్ఎస్ ఏవీ శేషకుమార్, ఉయ్యూరు చైర్మన్ వి.సత్యనారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సుబ్రమణ్యం, డాక్టర్ స్వూర్తి, అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గీతామందిర్ రోడ్డు, పోస్టాఫీసు రోడ్డు వెడల్పు, డ్రెయినేజి నిర్మాణాకి, పలువార్డుల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చైర్మన్ సత్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ఎడ్లబండి ప్రతిమను అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

ప్రైవేట్ పాఠశాలలకు కంప్యూటర్లు అందజేత

ప్రసాదంపాడు, మే 23 (ఆంధ్రజ్యోతి): బుడమేరు వరద ముంపునకు గురైన పలు ప్రైవేట్ పాఠశాలలకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కంప్యూటర్లు అందజేశారు. శుక్రవారం పటమటలోని క్యాంపు కార్యాలయంలో వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న 27 పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు, నాయకులు ఫణి ప్రసాద్, దేవినేని కిషోర్ కుమార్, గోన సాంబశివరావు, షేక్ ఇమామ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాలు

మట్టి తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం పటమటలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గన్నవరం నియోజకవర్గం వ్యాప్తంగా చెరువుల్లోని మట్టిని ప్రజల అవసరాల కోసం తరలించేందుకు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చెరువుల్లో మీటర్‌లోతు మాత్రమే మట్టితవ్వి ట్రాక్టర్లు, ఎడ్లబండ్లలో మాత్రమే మట్టిని తరలించుకోవాలని చెప్పారు.

మచిలీపట్నం మినీమహానాడులో గన్నవరం, పెనమలూరు తీర్మానాలు

మచిలీపట్నం, మే 23 (ఆంధ్రజ్యోతి): గన్నవరంతో పాటు, మిగిలిన నియోజకవర్గాల్లో పారిశ్రామిక అభివృద్ధి కోసం ఒక్కో నియోజకవర్గంలో 500 నుంచి వెయ్యి ఎకరాలు కేటాయించాలని, గన్నవరంలో ట్రిపుల్ ఐటీని ఏర్పాటు చేయాలని, మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు పాత ధర ప్రకారం ఎకరం భూమిని రూ. 16.50 లక్షలకు కేటాయించాలని, గన్నవరంలోని 60వేల ఎకరాలకు గోదావరి జలాలను చింతపూడి ప్రాజెక్టు ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తీర్మానాలు ప్రవేశపెట్టారు.

- కృష్ణాడెల్టాకు సాగునీరందించేందుకు చింతలపూడి ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని, దీంతోపాటు వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణం చేయాలని రైతు సంఘం నాయకుడు ఆళ్ల గోపాలకృష్ణ తీర్మానాలు ప్రవేశపెట్టారు.
- తాడిగడప మునిసిపాలిటీలో వసతులు కల్పించాలని, 2014-19 సంవత్సరాల మధ్య ఉపాధిహామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా పనులు చేసిన వారికి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని, వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తలపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలని, మద్దూరు, వేల్పూరు, కుందేరు తదితర ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు నిర్మాణం చేయాలని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తీర్మానాలు ప్రవేశపెట్టారు.

వ్యవసాయ అనుబంధ రంగాల పురోగతికే అగ్రి ఔట్రీచ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజనల్ హెడ్ బి.రవిరాజు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మే 23 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ద్వారా నైపుణ్యాన్ని పెంపొందిస్తూ మార్కెటింగ్ అవకాశాలు కల్పించేలా నాణ్యమైన ఉత్పత్తులను సాధించడమే అగ్రి ఔట్రీచ్ కార్యక్రమ ఉద్దేశమని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజనల్ హెడ్ బి.రవిరాజు తెలిపారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూజివీడు, అగిరిపల్లి, గాంధీనగర్ బ్రాంచ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం అగ్రి ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్రి ఎస్‌హెచ్‌జీ (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్), అగ్రి కిసాన్ క్రెడిట్, అగ్రి ఇన్వెస్ట్‌మెంట్ రుణాలు, దీదీ స్కీం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వాడ సొసైటీ అధ్య క్షుడు రవి, వ్యవ సాయ సంబంధిత రీజనల్ మేనేజర్ రసూల్ బాషా, బ్రాంచ్ మేనేజర్లు రామాంజనేయులు, ఇర్ఫాన్‌బాష మహమ్మద్, శ్రీకాంత్, జగన్ మోహన్ పాల్గొన్నారు.




అగ్రి ఔట్రీచ్ కార్యక్రమంలో పథకం వివరాలను మహిళలకు అందజేస్తున్న బి.రవిరాజు



స్వామి వారి సన్నిధిలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

అభయాంజనేయుడి సేవలో మంత్రి కొలుసు, ఎమ్మెల్యే కామినేని

హనుమాన్‌జంక్షన్, మే 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక అభయాంజనేయస్వామిని మంత్రి కొలుసు పార్థసారధి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ దర్శించుకున్నారు. గురువారం రాత్రి నూజివీడు నుంచి విజయవాడ వెళ్తూ మార్గమధ్యంలో ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అభయంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో పార్థసారధి, కామినేనిలను ఈవో తారకేశ్వరరావు, ఆలయ ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు వేమూరి శ్రీనివాసరావు శేషవస్త్రంతో సత్కరించి నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పావులూరి రామారావు, జనసేన నాయకులు గరికపాటి నాగేశ్వరరావు, శివ పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి పార్థసారధి

వేడుకగా సీతారాముల కల్యాణం

హనుమాన్‌జంక్షన్, మే 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూజవీడు రోడ్డులోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన సుందరకాండ పారయణ యజ్ఞం కార్యక్రమం ముగింపు సందర్భంగా గురువారం రాత్రి సీతారాముల కల్యాణోత్సవం వేడుకగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు కల్యాణాన్ని జరిపారు. ఆలయ ట్రస్టీ కాకాని అరుణ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యలమంచలి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

ఆలయంలో శుక్రవారం సామూహిక శ్రీరమా సత్యనారాయణస్వామివ్రతం ఘనంగా నిర్వహించారు. అధికసంఖ్యలో పుణ్యదంపతులు పాల్గొని వ్రతం అచరించారు. ఆలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచా ర్యులు వ్రతం జరిపారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు ఆలయ ట్రస్టీ కాకాని వెంకటేశ్వరరావు,అరుణ దంపతులు పూజా సామాగ్రి ఉచితంగా అందజేశారు.

కిశోరి వికాసం వేసవి శిక్షణ

ఉయ్యూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): ముదునూరు అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 7వ సెషన్ ఉన్నత విద్య, నైపుణ్యాలు, కేరీర్ మార్గదర్శకత్వంపై గ్రామ సచివాలయాల కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీసూపర్‌వైజర్ బేబీ సరోజిని, మహిళా సంరక్షణ కార్యదర్శి కెజియా పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా పారిశ్రామికాభివృద్ధి, టీడీపీ విజయం కోసం

కలిసికట్టుగా పనిచేద్దాం!





ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు

- కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం
- మచిలీపట్నంలో రెండెకరాల్లో పార్టీ జిల్లా కార్యాలయం
- జిల్లా మినీ మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర
- అధికారముందని జిల్లాకు చెందిన కొందరు కంచర గాడిదలు ఇష్టానుసారం ప్రవర్తించారు
- ఇప్పుడు వారి పరిస్థితిని కళ్లారా చూస్తున్నాం: జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం :

కృష్ణాజిల్లా పారిశ్రామికాభివృద్ధి, 2029 ఎన్నికల్లో మళ్లీ టీడీపీ విజయం సాధించేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని నాయకులు, కార్యకర్తలకు మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నంలోని ఓ ఫంక్షన్ హాలులో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జిల్లా మినీ మహానాడులో ఆయన మాట్లాడారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్రమ కేసులు, వేధింపులను తట్టుకుని టీడీపీ కార్యకర్తలు పార్టీని గెలిపించారని మంత్రి రవీంద్ర అన్నారు. వారి త్యాగాలకు వెలకట్టలేమన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ సముచితస్థానం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెబితే, ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగువారి కీర్తి, ప్రతిష్ఠలను మరింత పెంచేలా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. టీడీపీలో గతంలో పనిచేసిన ఇద్దరు నాయకులు తెలంగాణకు ముఖ్యమంత్రులయ్యారంటే అది పార్టీ గొప్పతనమని అన్నారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని 216 జాతీయ రహదారి వెంబడి రెండెకరాల విస్తీర్ణంలో టీడీపీ జిల్లా కార్యాలయాన్ని ఏడాదిలోగా నిర్మిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వచ్చే ఏడాది మినీమహానాడును నూతన కార్యాలయంలో జరుపుతామని తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గంనుంచి టీడీపీ కార్యాలయానికి రూ.కోటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా మొత్తాన్ని సీఆర్డీఏ పరిధిలోకి తెచ్చి, మచిలీపట్నం పోర్టును గేట్‌వే ఆఫ్ అమరావతిగా తీర్చి దిద్దుతామన్నారు. 8 వేల బస్తాల బియ్యం బొక్కేసిన పేర్ని నాని నీతిసూత్రాలు చెబుతున్నాడని, మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వల్లభనేని వంశీకి రంగు దిగిందని, మరొకరు అనారోగ్య కారణాలు చూపి విదేశాలకు పారిపోయే ప్రయత్నాలో ఉన్నారని మంత్రి కొల్లు విమర్శించారు.

టీడీపీ స్థాపనకు ముందు ఢిల్లీలో శాసిస్తే..ఏపీలో పాలన సాగేది

గతంలో ఢిల్లీలో శాసిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో పాలన కొనసాగేదని, ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తరువాత తెలుగువారి ఆత్మగౌరవం వెల్లివిరిసిందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తండ్రి మరణాన్ని సాకుగా చూపి పార్టీని స్థాపించిన వైఎస్ జగన్ ఒక్క చాన్స్ ఇమ్మని ప్రజలను కోరి ఐదేళ్లపాటు చెత్తపాలన కొనసాగించారని ఆయన అన్నారు. జిల్లాకు చెందిన కొందరు కంచర గాడిదలు గతంలో అధికారంలో ఉన్నపుడు ఇష్టానుసారం ప్రవర్తించారని, ప్రజలు పక్కన పెట్టడంతో, నేడు వారి పరిస్థితి ఎలా ఉందో కళ్లారా చూస్తున్నామని ఆయన అన్నారు. రానున్న రోజులలో కృష్ణాజిల్లాను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. కార్యకర్తలకు టీడీపీ అండగా ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు భరోసా ఇచ్చారు. కార్యకర్తల కష్టాలను పాదయాత్రలో లోకేశ్ చూశారని, వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులపాలైన కార్యకర్తలందరినీ ఆదుకుంటున్నారని, రెడ్‌బుక్‌లోపేర్లు నమోదైన వైసీపీ నాయకులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా ఉంటాయని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావ్, బోడె ప్రసాద్, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొనకళ్ల బుల్లయ్య, ఆళ్ల గోపాలకృష్ణ, కనపర్తి శ్రీనివాసరావు ప్రసంగించారు. జిల్లా నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చరిత్రలో మిగిలిపోయేలా కడప మహానాడు

- తరలిరావాలని పార్టీ శ్రేణులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు

మచిలీపట్నం టౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): జగన్‌రెడ్డి సొంత జిల్లా కడపలో నిర్వహించే మహానాడు చరిత్రలో సువర్ణాక్షరాలతో మిగిలిపోతుందని, జగన్‌రెడ్డి చేసిన అకృత్యాలను బయటపెడతామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం ఆయన మినీ మహానాడు ప్రాంగణం వద్ద మీడియాతో మాట్లాడారు. పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి గాడ్‌ఫాదర్ కాదని, అవినీతికి పాల్పడే గాడిదలకు ఫాదర్ అని తీవ్రంగా ధ్వజమెత్తారు. బూతుల మంత్రి గతి ఏమైందో అందరికీ తెలిసిందన్నారు. జగన్‌రెడ్డి లిక్కర్ స్కాంలో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారన్నారు. రూ. 450 కోట్లు జిల్లా అభివృద్ధికి నిధులు విడుదల చేశామన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌలభ్యం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్‌ను కడప మహానాడులో ప్రవేశ పెడతామన్నారు.

పేర్ని నానీ జైలుకెళ్లడం ఖాయం: వర్ల రామయ్య

పందికొక్కు మాదిరిగా పేదల బియ్యం బొక్కేసిన మాజీ మంత్రి పేర్ని నాని అక్రమాలు చాలా ఉన్నాయని, వాటన్నింటికి వెలికి తీస్తున్నామని, అతని నుంచి అవినీతి సొమ్మును కక్కించడంతోపాటు, జైలుకు పంపడం ఖాయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వంలో విర్రవీగి, టీడీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన ఒక నాయకుడు జైలుపాలు కాగా, మరొకరు దేశాన్ని విడిచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, మరొకరు జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. జగన్‌ను నమ్ముకుని తప్పులు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నేడు జైలుపాలై నేలమీద పడుకుంటున్నారని ఆయన అన్నారు.

పార్టీ కార్యాలయం నిర్మాణానికి విరాళాలు

మచిలీపట్నంలో నిర్మించనున్న టీడీపీ జిల్లా కార్యాలయానికి మచిలీపట్నం నియోజకవర్గం నుంచి మంత్రి కొల్లు రవీంద్ర కోటి రూపాయలను ప్రకటించారు. దండమూడి చిన్నా రూ.3,77,077, యార్లగడ్డ సుచిత్ర రూ.లక్ష విరాళంగా ప్రకటించారు.

తీర్మానాలు..

'మచిలీపట్నం పోర్టు పనులను త్వరితగతిన పూర్తిచేసి, పోర్టు అనుబంధ పరిశ్రమలను స్థాపించి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. అసైన్డ్ భూముల ఇబ్బందులకు తొలగించాలి. మచిలీపట్నం-రేపల్లె రైలుమార్గం నిర్మించాలి. మచిలీపట్నంలో రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి. రోల్డ్‌గోల్డ్, ఆక్వా పరిశ్రమలకు చేయూతనిచ్చేలా ఆర్థికతోడ్పాటును అందించాలి. రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్పు చేయాలి. మచిలీ పట్నం-విజయవాడ జాతీయరహదారి 65ను ఆరులేన్లుగా అభివృద్ధి చేయాలి. కత్తిపూడి-ఒంగోలు జాతీయరహదారి 216ఏను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయాలి' అని జిల్లా మహానాడులో తీర్మానించారు.



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సమక్షంలో రైతులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

ల్యాండ్ పూలింగ్ వల్ల రైతులకు నష్టం ఉండదు

- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ భరోసా

ఇబ్రహీంపట్నం, మే 23(ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి ల్యాండ్ పూలింగ్ విధానంలో భూములివ్వడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగదని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ భరోసా ఇచ్చారు. విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ జి.లక్ష్మీశ, సీఆర్డీయే అధికారులతో కలిసి ఆయన ఇబ్రహీంపట్నం మండలంలో స్పోర్ట్స్ సిటీకి ల్యాండ్ పూలింగ్ ద్వారా సేరించనున్న నాలుగు గ్రామాల రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు అయితే ఇబ్రహీంపట్నం ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందుతుందన్నారు. మండలంలోని గ్రామాల రూపురేఖలు మారిపోతాయన్నారు. ఇప్పటికే అధికారులు గ్రామసభలు నిర్వహించారని, రైతులు చాలా మంది భూములు ఇచ్చేందుకు ఆసక్తి చూపారని తెలిపారు. ల్యాండ్ పూలింగ్ కింద భూములిస్తే రిటర్నబుల్ ప్లాట్లు పొందడంతో పాటు రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందన్నారు. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుపై కొందరు హర్షం వ్యక్తం చేశారు.

లాడ్జిలో పిస్టల్ స్వాధీనం

తిరువూరు, మే 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బైపాస్ జంక్షన్ సమీపంలోని ఎట్‌హోం లాడ్జిలో ఒక వ్యక్తి పిస్టల్‌తో ఉన్నట్లు శుక్రవారం మధ్యాహ్నం సమాచారం రావడంతో సీఐ గిరిబాబు, ఎస్సై కేవీజీవీ సత్యనారాయణ సోదాలు జరిపారు. ఆ వ్యక్తి నుంచి పిస్టల్ స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..లాడ్జిలో పూర్తి స్థాయిలో సోదాలు నిర్వహించామని, పిస్టల్‌తో ఉన్న వ్యక్తి మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన కొల్లి అశోక్‌గా గుర్తించామని తెలిపారు. పిస్టల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని, అశోక్‌ను అదుపులోకి తీసుకున్నామని, పిస్టల్‌ను పరిశీలన నిమిత్తం పంపామని తెలిపారు.



స్వాధీనం చేసుకున్న పిస్టల్‌ను చూపుతున్న సీఐ గిరిబాబు, ఎస్సై సత్యనారాయణ



వేసవి శిబిరంలో పాల్గొన్న చిన్నారులతో కలెక్టర్ లక్ష్మీశ

వేసవి శిబిరాలతో చిన్నారుల్లో మేధో వికాసం

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, మే 23(ఆంధ్రజ్యోతి): వేసవి శిబిరాల నిర్వహణతో చిన్నారుల్లో మేధో వికాసం కలుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం న్యూ ఆర్టీసీ కాలనీ, మదర్‌థెరిస్సా మున్సిపల్ పార్కులో చిన్నారులకు ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిబిరాన్ని ఆయన సందర్శించారు. పేరాల అంకినీడు స్మృత్యర్థం లయన్స్‌క్లబ్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరవకు వివిధ క్రీడలతో పాటు క్విజ్, స్టోరీ టెల్లింగ్, చిత్రలేఖనం, క్రాఫ్ట్ తదితర అంశాల్లో చిన్నారులకు శిక్షణ ఇస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభకనబరిచిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉచిత వేసవి శిబిరం నిర్వాహకుడు సీఎంవో అధికారి డి.శ్రీనివాసన్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్ జాయింట్ ఐజీ టి.సరోజ, వలంటీర్లు పాల్గొన్నారు.

యోగాంధ్రలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం

- ప్రజలకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపు

కలెక్టరేట్, మే 23(ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర మాసోత్సవాలను ఈనెల 21న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఎన్టీఆర్ జిల్లాను యోగాంధ్ర కార్యక్రమంలో ప్రథమ స్థానంలో నిలుపుదామని ప్రజలకు కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలులో అధికారులతో కలిసి థీమ్ ఆధారిత యోగాంధ్ర మాసోత్సవాలపై శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జిల్లాలో 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇందుకోసం దాదాపు 2,500 మంది యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకుంటామన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో ఏడుగురు అందుబాటులో ఉంటారని, ట్రైనర్ ఒక సెషన్‌కు 50 మందితో యోగాభ్యాసనం చేయిస్తారని తెలిపారు.

థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు

ఈనెల 24న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో కార్యక్రమం, 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, 26న పోలీసు-హోంగార్డ్స్, 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, 28న ఆటో, లారీ డ్రైవర్లు, 29న క్రీడాకారులు, 30న కళాకారులు, 31న రైతులు, జూన్ 1న విద్యార్థులు, 2న పారిశుధ్య కార్మికులు, 3న కార్మికులు, 4న మాజీ సైనికులు, 5న విభిన్న ప్రతిభావంతులు, 6న న్యాయవాదులు, 7న స్వయం సహాయక సంఘాల సభ్యులు, 8న నర్సింగ్ సిబ్బంది, 9న ఉపాధ్యాయులు, 10న ఉపాధి హామీ శ్రామికులు, 11న అంగన్‌వాడీ, హెల్త్ వర్కర్లు, 12న వైద్యులు, 13న మహిళా పారిశ్రామికవేత్తలు, 14న ఆటో టెక్నీషియన్లు, 15న మత్స్యకారులు, 16న కాలేజీ విద్యార్థులు, 17న సీనియర్ సిటిజన్స్, స్వాతంత్ర్య సమరయోధులు, 18న దేవాలయ ఉద్యోగులు, 19న ప్రభుత్వ ఆస్పత్రి ఉద్యోగులు, 20న సెలబ్రిటీలతో థీమ్ ఆధారిత 45 నిమిషాల కామన్ యోగా ప్రొటోకాల్‌తో యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విజయవాడలో బీఆర్టీఎస్ రోడ్డుతో పాటు గ్రామ, మండల, డివిజన్, మున్సిపల్, జిల్లాస్థాయిలో రోజూ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గాంధీహిల్, భవానీద్వీపం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం, కొండపల్లి ఖిల్లా ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మాసోత్సవాలను పురస్కరించుకుని గ్రామ, వార్డుస్థాయిలో యోగా ఫర్ ఆల్, మండల స్థాయిలో యునిటీ త్రో యోగా, జిల్లాస్థాయిలో యోగా అండ్ యూత్ ఇతివృత్తాలతో పోటీలు నిర్వహిస్తామని, జిల్లా విజేతలు రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని, విజేతలకు అవార్డులు అందజేస్తామని తెలిపారు. జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డాక్టర్ ఎం.సుహాసిని, డాక్టర్ జె.సుమన్ పాల్గొన్నారు.



జీజీహెచ్‌లో టాయిలెట్ల పక్కన బెడ్లపై చికిత్స పొందుతున్న రోగులు

పాపం..పేషెంట్లు!



- జీజీహెచ్ ఎముకల వార్డులో టాయిలెట్ల పక్కనే బెడ్లు
- ముక్కు మూసుకుని వైద్యం చేయించుకుంటున్న రోగులు
- సిబ్బంది నిర్వాకంపై రోగులు, బంధువుల ఆగ్రహం

(ఆంధ్రజ్యోతి-ప్రభుత్వాసుపత్రి): పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తున్న ప్రభుత్వానికి కొందరు అధికారులు, సిబ్బంది తీరు వల్ల చెడ్డ పేరు వస్తోంది. ప్రభుత్వ సర్వజనాసుపత్రిలోని ఎముకల వార్డులో రోగులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్నీ కావు. ఇక్కడ అనేక సమస్యలతో రోగులు అల్లాడిపోతున్నారు. ఇక్కడున్న టాయిలెట్ల పక్కనే రోగులకు బెడ్లు వేసి వైద్యం చేస్తున్నారు. దీంతో రోగులు దుర్వాసన భరించలేకపోతున్నారు. ముక్కు మూసుకొని వైద్యం చేయించుకుంటున్నారు. వార్డు శ్లాబ్ సైతం పెచ్చులూడి మీద పడుతోంది. పట్టించుకునే నాథుడు లేడని, రోగులు, వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి ఉన్నతాధికారులు స్పందించి ఎముకల వార్డులో రోగులకు అవస్థలు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



రోగుల మంచం వద్ద పెచ్చులూడుతున్న శ్లాబు

నా భర్తను ఉరేసి చంపేశారు!

- న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా
- మృతుడు నాగరాజు భార్య కనకదుర్గాభవాని
- బంధువులతో కలిసి గుడివాడలో రాస్తారోకో



ఏరియా ప్రభుత్వాస్పత్రి వద్ద రాస్తారోకో చేస్తున్న కనకదుర్గాభవాని, బంధువులు

గుడివాడ, మే 23(ఆంధ్రజ్యోతి) : తన భర్త కుంభా నాగరాజును ఉరివేసి హత్య చేశారని, తనకు, తన పిల్లలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని మృతుడి భార్య కనకదుర్గభవాని ఆరోపించింది. కుంభా నాగరాజు, కనకదుర్గాభవాని పామర్రు కొబ్బరితోటలో నాగరాజు తల్లి ఇంట్లో నివాసముంటున్నారు. ఇటీవల నాగరాజు తన తల్లి వ్యవహార శైలి నచ్చక, పలుమార్లు మందలించాడని, 15రోజుల క్రితం తల్లి, మరో ఐదుగురు కలిసి నాగరాజుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని దుర్గాభవాని తెలిపింది. గుడివాడ ఏరియా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందాడని, గాయాలతోనే నాగరాజు పామర్రు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆమె ఆరోపించింది. గొడవ అనంతరం నాగరాజు, తాను గుడివాడలోని తన పుట్టింట్లో ఉంటున్నామని తెలిపింది. రెండు రోజుల క్రితం కేసు పని మీద నాగరాజు పామర్రు వెళ్లాడని, శుక్రవారం ఉదయం శవమయ్యాడని, తన అత్త, అంజి, కల్యాణి, మరో ముగ్గురు కలిసి తన భర్తకు ఉరివేసి హత్య చేశారని భవాని ఆరోపిస్తోంది. పామర్రు పోలీసులు నాగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ఏరియా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ భవాని, ఆమె బంధువులు నెహ్రూచౌక్‌లో రాస్తారోకోకు దిగారు. భవాని, ఆమె బంధువులతో టూటౌన్ సీఐ చల్లా నాగప్రసాద్ మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. అక్కడ నుంచి వారు బయలుదేరి ఏరియా ప్రభుత్వాస్పత్రి ఎదుట మరోసారి రాస్తారోకోకు దిగారు. టూటౌన్ సీఐ నాగప్రసాద్, పామర్రు ఎస్సై రాజేంద్రప్రసాద్‌లు దుర్గాభవాని, ఆమె బంధువులతో మాట్లాడి కేసు నమోదు చేయడంతో రాస్తారోకో విరమించారు. భవాని దివ్యాంగురాలు కాగా, వారికి ఇద్దరు పిల్లలున్నారు.

హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత

- ముందస్తు సమాచారం ఇవ్వలేదని పర్యాటకుల ఆగ్రహం

కోడూరు, మే 23(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పర్యాటక కేంద్రం హంసలదీవి బీచ్ గేట్లను అటవీశాఖ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మూసివేయడంపై పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కర్నూలు, భద్రాచలం, హైదరాబాద్ ప్రాంతాల నుంచి అనేక మంది పర్యాటకులు హంసలదీవి తీరాన్ని సందర్శించేందుకు వచ్చారు. కానీ బీచ్ గేట్లు మూసివేయటంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నాలుగు రోజులుగా బీచ్ గేట్లు మూసేశారని పాలకాయితిప్ప ప్రజలు చెబుతున్నారని, దీనిపై అధికారులు పత్రికా ప్రకటన విడుదల చేయకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు.



గేట్లు మూసివేయడంతో నిరాశ చెందుతున్న పర్యాటకులు

నేటి నుంచి గేట్లు తెరుస్తాం

వాతావరణ మార్పుల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గేట్లు మూసివేశాం. శనివారం నుంచి యథావిధిగా గేట్లు తెరుస్తాం.
- ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగమణి



గ్రీవెన్స్ డేలో అర్జీలు స్వీకరిస్తున్న సీఆర్డీయే అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్

అర్జీలు సత్వరమే పరిష్కరించండి

- 'గ్రీవెన్స్ డే'లో అధికారులకు సీఆర్డీయే అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ ఆదేశం

కలెక్టరేట్, మే 23(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని రాజధాని అమరావతి రైతులు, రైతు కూలీలు ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఏపీ సీఆర్డీయే అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. తుళ్లూరులోని సీఆర్డీయే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో నెగోషియేటెడ్ సెటిల్మెంట్ పాలసీ సంబంధిత అంశాలు, లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యలపై పలువురు రైతుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. లంక, అసైన్డ్ భూముల ఫిర్యాదులపై ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ తెలియజేశారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జి.రవీందర్, ఎం.శేషిరెడ్డి, కె.ఎస్.భాగ్యరేఖ, జి.భీమారావు, కె.స్వర్ణమేరీ, జీఆర్ఎం నోడల్ అధికారి పి.జయశ్రీ, సీఆర్డీయే డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడి దుర్మరణం

మచిలీపట్నం టౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): పొట్టకూటి కోసం పురాతన భవనం కూల్చే పనులకు వెళ్లి భవన నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన రుస్తుంబాదలో శుక్రవారం జరిగింది. ఆర్‌పేట సీఐ ఏసుబాబు తెలిపిన వివరాల ప్రకారం..భోగిరెడ్డిపల్లికి చెందిన చిర్ల నరేష్(33) ఇలియాస్ మోషే మచిలీపట్నం రుస్తుంబాదలోని ఒక పురాతన భవనం కూల్చే పనికి వెళ్లాడు. భవనంలో కొంత భాగం కూల్చారు. శుక్రవారం పని ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో గోడ నరేష్‌పై పడింది. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. నరేష్‌ను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. నరేష్‌కు వైద్యం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతి చెందాడు. నరేష్‌కు ఇద్దరు పిల్లలు. భార్య నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. భవన యజమాని శ్రీనివాసప్రసాద్‌ను పిలిపించి దర్యాప్తు ప్రారంభించారు. భర్తను కోల్పోయిన నాగలక్ష్మి, పిల్లలు భోరున విలపిస్తున్నారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షకు 1,596 మంది హాజరు

మచిలీపట్నం టౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లాలో శుక్రవారం 30 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన టెన్త్ సప్లిమెంటరీ సైన్సు పరీక్షలకు 1,596 మంది విద్యార్థులు హాజరయ్యారు. 2,252 మందికి 656 మంది గైర్హాజరయ్యారని డీఈవో రామారావు తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీ టెన్త్ పరీక్షలకు 682 మందికి 537 మంది హాజరయ్యారని, ఓపెన్ యూనివర్సిటీ ఇంటర్ పరీక్షలకు 458 మందికి 421 మంది హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.

ధనియాలపేట సమస్యలు పరిష్కరిస్తా : కమిషనర్

గుడివాడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : ధనియాలపేటలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తానని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 30వ వార్డు, ధనియాలపేటలో ఆయన పర్యటించి తాగునీరు, డ్రెయినేజీ, రహదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో డ్రెయినేజీ, రహదారుల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.



ధనియాలపేటలో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్ మనోహర్

విద్యతో ఉన్నతశిఖరాలు సాధ్యం

గుడ్లవల్లేరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు క్రమశిక్షణ గల విద్యతోనే ఉన్నత శిఖరాలు అధి రోహించవచ్చని సీడీపీవో ఎ.విజయ ఫ్లారెన్స్ పేర్కొన్నారు. కిశోర వికాసం - వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అంగలూరు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఈ.వాణి పాల్గొన్నారు.

గుడివాడ రూరల్: చౌటపల్లి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరంలో శుక్రవారం గ్రామంలోని విద్యార్థులకు పెయింటింగ్, మ్యాథ్స్ నేర్పించారు. గ్రంథాలయ అధికారిణి రత్నచంద్ర పాల్గొన్నారు.

నందివాడ: కుదరవల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగశిరీష ఉన్నత విద్య, నైపుణ్యాలు , కెరీయర్ మార్గదర్శకత్వం అనే అంశం గురించి వివరించారు. మహిళా పోలీసు లలిత పాల్గొన్నారు.

పెదపారుపూడి : వానపాముల అంగన్వాడీ-1 సెంటర్‌లో కిశోర వికాసం కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ ఎం.శివనాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గుడివాడ అభివృద్ధికి రూ.136 కోట్లు మంజూరు

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ పట్టణ అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల నుంచి రూ.136కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో ఏపీ అర్బన్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్, సెంట్రల్ డిజైన్ ఆఫీసు, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ, అమృత్ 2.0, స్పెషల్ గ్రాంటుల నుంచి మంజూరైన నిధులతో పట్టణంలో చేయనున్న అభివృద్ధి పనులను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడివాడ పట్టణాభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల నుంచి నిధులు మంజూరయ్యాయన్నారు. సీఆర్‌డీఏ నుంచి రూ.8కోట్లు, స్పెషల్ గ్రాంటుగా రూ.10కోట్లు, అమృత్ 2.0లో భాగంగా రూ.116.34కోట్లు, జనరల్ ఫండ్స్ నుంచి రూ.1.50కోట్లు నిధులు వెరశి మొత్తం రూ.136కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. మంజూరైన నిధులతో పట్టణంలోని రెండు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల అభివృద్ధి చేస్తామన్నారు. 13 కిలోమీటర్ల మేర డ్రెయినేజీల అభివృద్ధి, ఎస్‌టీపీ నిర్మాణం చేయనున్నామన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రహదారుల నిర్మాణ పనులూ చేస్తామన్నారు. అభివృద్ధి పనులకు డీపీఆర్‌లు సిద్ధం చేశామని, మరికొన్ని రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎస్ఈ నరసింహారావు, సెంట్రల్ డిజైన్ ఆఫీసు ఎస్ఈ శివకుమార్, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, మున్సిపల్ ఇంజనీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, సీఆర్‌డీఏ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

పూడికతీత పనులు ప్రారంభం

కూచిపూడి, మే 23 (ఆంధ్రజ్యోతి) : కూచిపూడి పంచాయతీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు నాలుగు లక్షలతో డ్రెయిన్లలో పూడికతీత పనులను చేపట్టినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి పుష్పనాథం తెలిపారు. గ్రామంలో పూడికతీత పనులను శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.



డ్రెయిన్లలో పేరుకుపోయిన పూడిక తీస్తున్న కార్మికులు

మినీ మహానాడుకు టీడీపీ శ్రేణులు

పెదపారుపూడి : మచిలీపట్నంలో జరిగే జిల్లా మహానాడు కార్యక్రమానికి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు శుక్రవారం పెదపారుపూడి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండల పార్టీ కార్యదర్శి రాంబాబు, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఆంజనేయులు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల వద్దే రేషన్.. జూన్ 1 నుంచి

● తహసీల్దార్ కె.మస్తాన్

కూచిపూడి, మే 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జూన్ 1వ తేదీ నుంచి గతంలో మాదిరిగానే రేషన్ డీలర్ల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు తహసీల్దార్ కె.మస్తాన్ తెలిపారు. దీనిపై శుక్రవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించి, ఇందుకు సంబంధించి విధివిధానాలపై చర్చించారు. జూన్ 1 నుంచి ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులను ఆహ్వానించి పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ చేయాలన్నారు. డీలర్లు రేషన్ షాపుల వద్ద తోరణాలు కట్టి పసుపు, కుంకుమలతో అలంకరించి బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు దుకాణాలు తెరచి ఉంచాలన్నారు. వికలాంగులకు, వృద్ధులకు డోర్ డెలివరీ ద్వారా రేషన్ సరుకులు అందించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. డీలర్లు విధిగా సమయ పాలన పాటించాలని, నోటీసు బోర్డులో ఎప్పటికప్పుడు స్టాక్ పొందుపర్చాలన్నారు. పీడీఎస్ డీటీ కొడాలి శ్రీనివాసరావు, ఆర్ఐ విజయ దుర్గ, వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.



డీలర్లకు, వీఆర్వోలకు సూచనలిస్తున్న మస్తాన్

ముగిసిన అయ్యప్పస్వామి ప్రతిష్ఠా మహోత్సవాలు

పామర్రు, మే 23 (ఆంధ్రజ్యోతి): పామర్రులో నూతనంగా నిర్మించబడిన హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం రాత్రి ప్రత్యేక పుష్పాభిషేకాలు, పవళింపు సేవలతో ఘనంగా ముగిశాయి. ప్రముఖ వేదాంతచార్యులు చలమచర్ల మురళీ కృష్ణమాచార్యులు స్వామివారికి ప్రత్యేకపూజలు, హారతులు నిర్వహించారు. ఆలయ నిర్మాణ ప్రదాతలైన దివంగత పూర్ణయ్య వేంకటేశ్వరమ్మ దంపతుల తనయుడు దివంగత నాగేశ్వరరావు(పాము) వంశీయులు సాంబశివరావు పద్మజ, సత్యనారాయణ ఉషారాణి మధుశేఖర్ దివ్యభారతి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మధు నంబూద్రి నేతృత్వంలో స్వామికి కలశారాధన, మహాపూర్ణాహుతి, శిఖర ప్రతిష్ఠలు, విశేష పూజాధికాలు, హోమాలు నిర్వహించారు. ఈ శిఖర ప్రతిష్ఠా మహోత్సవంలో, ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభానులు పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, విజయ్ దాలిపర్తి ప్రసాద్, కొత్తూరు శ్రీనివాసరావు, అనిత రెడ్డి అక్షయ సీఫుడ్స్ అధినేత నేరేళ్ల రఘు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు 15వేల మందికి అన్నసమారాధన ఉదయభాను ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సుభాకర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా



ప్రజావేదికలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

పమిడిముక్కల, మే 23 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించరాదని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. ప్రగతి పథంలో పామర్రు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పమిడిముక్కల కల్యాణ మండపంలో మండల అధికారులు, ఉద్యోగులతో ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రెయినేజీ ఇతర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఇళ్ల స్థలాల సమస్య తదితర సమస్యలు ప్రజలు లేవనెత్తారు. పలు ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు తాడిశెట్టి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

● తహసీల్దార్ వి.రామకోటేశ్వరరావు

గుడివాడ రూరల్, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించటానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్ వి.రామకోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అధ్యక్షతన జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నుంచి ఏయే కార్యక్రమాలు నిర్వహించాలనే అంశాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ప్రతిరోజూ ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను, వాటి గైడ్‌లైన్స్ పాటించి యోగా దినోత్సవం నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగా దినోత్సవ కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ప్రభుత్వ ఆలోచనా విధానాలను అర్థం చేసుకుని అధికారులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు. ప్రతి అధికారి వారికిచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. యోగా దినోత్సవం ఏ రోజు చేయాలో టైం టేబుల్ ఉంటుందని, దాని ప్రకారం నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణు ప్రసాద్, ఈవో పీఆర్‌డీ ఎస్.శ్రీనివాసరావు, ఆర్ఐ నాగబాబు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, వ్యవసాయ, డ్రెయినేజీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామకోటేశ్వరరావు

రహదారికి మరమ్మతులు చేయాలని వినతి

గుడివాడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ-కంకిపాడు రహదారిని అసంపూర్తిగా అభివృద్ధిపరిచారని, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని భవిష్యత్ భద్రతా దళం వ్యవస్థాపకులు వై.వి. మురళీకృష్ణ శుక్రవారం రహదారుల, భవనాల శాఖకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేశారు. దళం సభ్యులు తాహెర్ బాషా, జి.పూర్ణచంద్రరావు, మల్లిపూడి దుర్గారావు పాల్గొన్నారు.



ఎంపీడీవోగా నియమితుడైన వి. సీతారామరాజు

పమిడిముక్కల ఎంపీడీవోగా సీతారామరాజు

పమిడిముక్కల, మే 23 (ఆంధ్రజ్యోతి) : పమిడిముక్కల ఎంపీడీవోగా వి.సీతారామరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వీరులపాడు మండల విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన పదోన్నతిపై పమిడిముక్కల ఎంపీడీవోగా వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికారు.



ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

గుడివాడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక స్థాయి విద్య నుంచే విద్యార్థులకు వివిధ అంశాలపై ప్రావీణ్యం పొందేలా విద్యావికాస్ పాఠశాలలో విద్యార్థులకు యాజమాన్యం తర్ఫీదును అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం సంస్కృత భారతి ఆధ్వర్యంలో విద్యావికాస్ విద్యార్థులకు నెల రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక సంస్కృత తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేశారు. సంస్కృత పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎమ్మెల్యే వెనిగండ్ల సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృత భారతి నిర్వాహకులు పిన్నమనేని భవాని, కొమ్మినేని సాంబశివరావు, వైసీపీ ప్రసాద్, అర్జా ప్రసాద్, లింగమనేని స్రవంతి, జగదీష్ పాల్గొన్నారు.

1/19జీవో అంగీకరించడం అభినందనీయం



హర్షం వ్యక్తం చేస్తున్న ఎన్ఎంయూ నాయకులు

గుడివాడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : 1/19 జీవోను అమల్జేయాలని డిమాండ్ చేస్తూ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలకు ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించి జీవోను అమల్జేయడంపై హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద యూనియన్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి జె.ఎల్.ఎన్.వి.కె మూర్తి మాట్లాడుతూ ఎన్ఎంయూ పోరాటాల ఫలితంగా ఆర్టీసీ యాజమాన్యం జీవోను అమల్జేశారన్నారు. మిగిలిన యూనియన్ నాయకులు, కార్మికులు ఎన్ఎంయూకు అండగా నిలవాలన్నారు. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షుడిగా ఎంపికైన గోపిచంద్‌ను యూనియన్ నాయకులు అభినందించారు. యూనియన్ డిపో అధ్యక్షుడు వాసు, గ్యారేజ్ కార్యదర్శి సురేష్, రీజనల్ కమిటీ సభ్యుడు బసవయ్య, కోశాధికారి సారథి, నాగరాజు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

గుడివాడ : భావితరాల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు కోరారు. శుక్రవారం స్థానిక 30వ వార్డు, రజకుల చెరువు గట్టుపై ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు మహాలక్ష్మీ స్వయం సహాయక గ్రూపు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

పశుసంపదను కాపాడుకోవడం తప్పనిసరి

● వీరపనేని శివరామ్‌ప్రసాద్

తోట్లవల్లూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయంతో పాటు పశుసంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్ అన్నారు. పెనమకూరు పశువైద్యశాలలో శుక్రవారం 50శాతం సబ్సీడీపై పశుదాణా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దేవరపల్లి జోన్‌లో ఓసీ రైతులకు 10 టన్నులు, ఎస్సీ రైతులకు 6 టన్నుల పశుదాణాను పశుసంవర్ధకశాఖ ద్వారా అందిస్తున్నారని ఆయన తెలిపారు. పశువైద్యాధికారి డాక్టర్ జె. ప్రకాష్‌బాబు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసప్రసాద్ పాల్గొన్నారు.



రైతులకు పశుదాణాను అందజేస్తున్న శివరామ్‌ప్రసాద్



పనులను పర్యవేక్షిస్తున్న వేర్‌హౌస్ అధికారులు

రూ.80 లక్షలతో గోడౌన్లకు మరమ్మతులు

గుడివాడ: అరవపేటలోని రెండు ఎస్‌డబ్ల్యూసీ గోడౌన్లలో రూ.80లక్షల వ్యయంతో మరమ్మతు పనులు చేపట్టామని వేర్ హౌస్ డీఈ శ్యామ్ తెలిపారు. గోడౌన్ ఫ్లోరింగ్ దెబ్బతినడం, అవసరమైన మేర ఫ్లోరింగ్ ఎత్తును పెంచేందుకు శుక్రవారం నిర్ణయించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ తరుపున బేవరేజెస్ కార్పొరేషన్‌కు లేఖ రాసారు. ఏఈ భాస్కర్‌రెడ్డి, మౌనిక దీప్తి, బేవరేజెస్ డిపో మేనేజర్ విజయబాబు పనులను పరిశీలించారు.

గుడివాడ బస్టాండ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

మచిలీపట్నం, మే 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం మచిలీపట్నంలో శుక్రవారం జరిగిన మినీ మహానాడులో నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు ప్రవేశపెట్టగా సమావేశానికి హజరైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమోదించారు.

● పామర్రు నియోజకవర్గంలో రహదారులను అభివృద్ధి చేయాలని, పేదలకు ఇళ్లస్థలాలు, గృహాలు మంజూరు చేయాలని, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా తీర్మానాలు ప్రవేశపెట్టారు.

● గుడివాడ బస్టాండ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, గుడివాడ-కంకిపాడు రహదారి పనులు నాలుగు కిలోమీటర్ల మేర నిలిచి పోయాయని, ఆ ప్రాంతంలో రోడ్డును అభివృద్ధి చేయాలని, నందివాడలో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, గుడివాడలో సెజ్ ను ఏర్పాటుచేసి పారిశ్రామిక అభివృద్ధి జరిగేలా చూడాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీర్మానాలు ప్రవేశపెట్టారు.

● చినగొల్లపాలెం సముద్రపు అలల తాకిడికి కొట్టుకుపోతోందని, రక్షణ గోడ నిర్మాణం చేయాలని, చేనేత రంగాన్ని ఆదుకునేందుకు చేనేత సంఘాలకు బకాయిలను విడుదల చేయాలని, పూర్తిగా వ్యవసాయాధారంగా ఉన్న నియోజకవర్గంలో అన్ని డ్రెయినేజీలలో పూడికతీత పనులు చేయించేందుకు నిధులు విడుదల చేయాలని., జొన్నల రేవు వంతెన నిర్మాణం చేయాలని, ఆక్వాహబ్‌ను ఏర్పాటుచేయాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తీర్మానాలు ప్రవేశపెట్టారు.

● కృష్ణాడెల్టాకు సాగునీరందించేందుకు చింతలపూడి ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని, దీంతోపాటు వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణం చేయాలని రైతు సంఘం నాయకుడు ఆళ్ల గోపాలకృష్ణ తీర్మానాలు ప్రవేశపెట్టారు.

యాదవ సామాజిక వర్గానికి జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి ఇవ్వాలి : పల్లపాటి

జిల్లా టీడీపీలో యాదవులకు సముచితస్థానం దక్కలేదని, యాదవ సామాజికవర్గానికి చెందిన తనకు జిల్లా టీడీపీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని కోరుతూ టీడీపీ నాయకుడు పల్లపాటి వెంకటసుబ్రహ్మణ్యం మంత్రులు, శాసనసభ్యులకు మినీ మహానాడులో వినతిపత్రం అందజేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, జిల్లాకు చెందిన శాసనసభ్యులకు వినతిపత్రం అందించారు. గత 40సంవత్సరాలుగా టీడీపీ బలోపేతంకోసం పనిచేస్తున్న తనకు జిల్లా టీడీపీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని ఆయన కోరారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	244
చికెన్ స్కిన్‌లెస్	254

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 530



నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

మోపిదేవి, మే 23 (ఆంధ్రజ్యోతి) : సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి బాపట్ల జిల్లా అద్దేపల్లికి చెందిన పానుగంటి జయ కుమార్ - లక్ష్మీదివ్య దంపతులు రూ.1,00,001, విజయవాడకు చెందిన తాటికుంట జగదీష్ - తేజస్వీ లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలు శుక్రవారం ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకు విరాళాలు అందజేశారు.



నడకుదురు రోడ్డుపై టీచర్స్ కాలనీ, శ్రీనగర్ అడ్డరోడ్డు, రైస్‌మిల్లు సమీపంలో పెద్ద పెద్ద గోతులతో ఇక్కట్లు పడుతున్న వాహనదారులు



వర్షపు నీరు నిలిచి తటాకాన్ని తలపిస్తున్న విశ్వనాథపల్లి - కోడూరు రహదారి

నడకుదురు రోడ్డుపై ప్రయాణం నరకమే!

కూటమి ప్రభుత్వం దృష్టి సారించని కొన్ని రహదారులు ప్రజలకు నరకం చూపిస్తున్నాయి. చల్లపల్లి - నడకుదురు రహదారి కిలో మీటరు మేర పెద్ద పెద్ద గోతులతో అధ్వానంగా తయారైంది. కోడూరు నుంచి నరసింహాపురం మీదుగా విశ్వనాథపల్లి వెళ్లే రహదారి గోతులు నీరు నిలిచి తటాకాన్ని తలపిస్తున్నాయి.

● తటాకాలను తలపిస్తున్న గోతులు ● ప్రజలకు ఇక్కట్లు

(ఆంధ్రజ్యోతి - చల్లపల్లి)

చల్లపల్లి - నడకుదురు రోడ్డు అడుగడుగునా గోతులతో నరకం చూపుతోంది. ఎన్టీఆర్ పార్కు సెంటరు నుంచి సుమారు కిలో మీటరు మేర (లంక తోట రోడ్డు వరకూ) రోడ్డు మొత్తం పెద్ద పెద్ద గోతులతో అధ్వానంగా ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని రహదారులకు మరమ్మతులు కొంతమేర చేసినప్పటికీ, నడకుదురు రహదారికి రిపేర్లు చేయలేదు. రోజువారీ ఇసుక, బుసక టిప్పర్లు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తుండటంతో గోతులు పెరిగి పెద్దవవుతున్నాయి. దీనికి తోడుగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో రహదారులు మరింత ఛిద్రంగా మారాయి. రాళ్లులేచి గోతుల్లో నీరు నిలిచి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. టీచర్స్ కాలనీ వద్ద మలుపులో రోడ్డుపై పెద్దగోతులు పడి వర్షం నీరు నిలిచి తటాకాన్ని తలపిస్తోంది. కోమలా టవర్స్ సమీపంలో డ్రెయినేజీ నీటి కారణంగా రోడ్డుపై పెద్దగొయ్యి తయారైంది. శ్రీనగర్ అడ్డరోడ్డు దాటిన తర్వాత గజానికో గొయ్యి ఏర్పడి, ఆ గోతుల్లో నీరు నిలిచింది. ఇప్పుడే ఇలా ఉంటే వర్షాకాలం నాటికి రహదారిని అభివృద్ధి చేయకుంటే పరిస్థితి ఏమిటన్న ఆందోళన వాహనదారుల్లో నెలకొంది. కష్టాలు తీర్చేందుకు నడకుదురు రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

కోడూరు - విశ్వనాథపల్లి రహదారి అధ్వానం

(ఆంధ్రజ్యోతి - కోడూరు)

కోడూరు నుంచి నరసింహాపురం మీదుగా విశ్వనాథపల్లి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. రహదారి పూర్తిగా పాడవడంతో ప్రయాణించటానికి ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. వర్షం కురిసినప్పుడు ద్విచక్ర వాహనాలపై వెళ్లేందుకు కూడా తీవ్ర ఇబ్బందిగా ఉందన్నారు. రాత్రి సమయంలో ఐతే ఎక్కడ గోతుల్లో పడతామో అని భయపడుతున్నారు. పెద్ద వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవటంతో స్కూల్ బస్సులు, వ్యాన్‌లు నిలుపుదల చేశారని, పిట్టలంక, బడేవారిపాలెం, విశ్వనాథపల్లి గ్రామాల నుంచి మండల కేంద్రానికి ఏడు కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేసి పాఠశాలలకు విద్యార్థులు వెళ్లాల్సి వస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

నిర్మాణ దశలోనే కుంగి కాల్వలోకి జారిపోతున్న మార్జిన్

ఎట్టకేలకు కోడూరు - అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణం చేస్తుండగానే, పనులు పూర్తి కాక ముందే జయపురం - కొత్తపాలెం గ్రామాల మధ్య రహదారి మార్జిన్ కుంగి పంట కాలువలోకి జారిపోతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత ఐదేళ్లుగా రహదారి పూర్తిగా పాడై తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ప్రస్తుతం రహదారి నిర్మాణం చేస్తున్నారని సంతోషపడుతున్న సమయంలోనే పంటకాల్వలోకి జారిపోవటం బాధాకరమన్నారు. కాంట్రాక్టర్ ముందు జాగ్రత్తలు చేపట్టకుండా రహదారి నిర్మించటమే ప్రధాన కారణమని ప్రజలు అగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అవనిగడ్డ - కోడూరు రహదారి మార్జిన్ పగుళ్లిచ్చి కుంగి కాల్వలోకి జారిపోతున్న మట్టి



వరాల బేరం పిల్లల కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న గుత్తికొండ సుబ్బారావు, చిత్రంలో రచయిత కళ్లేపల్లి తిరుమలరావు

బాల సాహిత్యంపై ప్రత్యేక దృష్టి

మచిలీపట్నం టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా బాల సాహిత్యం రావాలని ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అన్నారు. మహతి కళావేదికపై శుక్రవారం రాత్రి కళ్లేపల్లి తిరుమలరావు రచించిన వరాల బేరం పిల్లల కథల సంపుటిని గుత్తికొండ సుబ్బారావు ఆవిష్కరించారు. సెల్‌ఫోన్లకు అలవాటుపడుతున్న కాలంలో గ్రంథపఠనం వైపు బాలల దృష్టి మరల్చాలన్నారు. భవిష్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కళ్లేపల్లి ఏడుకొండలు, అప్పినీడి పోతురాజు, టి.పెద్దిరాజు, లంకిశెట్టి బాలాజీ, సత్యనారాయణమూర్తి తదితరులు మాట్లాడారు. రచయిత కళ్లేపల్లి తిరులమరావును సత్కరించారు.



పారిశుధ్య కార్మికులకు దుస్తులు, గొడుగులు అందజేస్తున్న నిర్వాహకులు

పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం

ఘంటసాల, మే 23 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని డాక్టర్ వేమూరి ప్రమోద్ అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పని చేస్తున్న 11 మంది పారిశుధ్య కార్మికులను శ్రీ సత్య సాయి సేవా సమితిలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, చెప్పులు, గొడుగులు, స్వీట్లు, మహిళా కార్మికులకు గాజులు, కుంకుమ అందించి సత్కరించారు. డాక్టర్ సుబ్బారావు, బండి ధనలక్ష్మి, వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

ఘంటసాల, మే 23 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో డి.సుబ్బారావు అధికారులకు సూచించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటి నుంచి యోగాలో పాల్గొనేలా రిజిస్ట్రేషన్లు చేయించాలని విలేజ్ కమిటీకి సూచించారు. తహసీల్దార్ విజయప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రాధాకృష్ణమూర్తి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాగిత

పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి మృతి

గూడూరు, మే 23 (ఆంధ్రజ్యోతి) : మల్లవోలు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ముద్దినేని రాధాకృష్ణమూర్తి శుక్రవారం మృతి చెందాడు. ఆయన పార్థీవ దేహానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు బూరగడ్డ శ్రీకుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బూరగడ్డ కిషన్ తేజ, జడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, తలుపుల కృష్ణారావు, గోపీ నాగబాబు, కూనపరెడ్డి పెద్దిరాజులు, పడవల మోహన త్రినాథ్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నూతన కమిటీకి కిషన్‌తేజ అభినందనలు

మచిలీపట్నం టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం నగర టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన లోగిశెట్టి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బచ్చుల అనిల్‌కుమార్ శుక్రవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బూరగడ్డ కిషన్‌తేజను మర్యాద పూర్వకంగా కలిశారు. బూరగడ్డ కిషన్‌తేజను రూరల్ పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి బూరగడ్డ కిషన్‌తేజ శుభాకాంక్షలు తెలిపారు. గోపు సత్యనారాయణ, కుంచే నాని తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు సర్వే పరిశీలన

పెడన, మే 23 (ఆంధ్రజ్యోతి) : తోటమూలలో జరుగుతున్న దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు సర్వేను సహిత విద్య కో-ఆర్డినేటర్ ఎస్. రాంబాబు శుక్రవారం పరిశీలించారు. రాంబాబు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ప్రాజెక్టు ద్వారా దివ్యాంగ విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మంచానికే పరిమితమైన విద్యార్థుల కోసం ప్రతి మంగళవారం బం గ్లా స్కూల్‌లో ఫిజియోథెరపీ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. నమోదైన దివ్యాంగ విద్యార్థులకు అలవెన్సులు, బోధనాభ్యసన సామాగ్రి, ఉచిత సహా య పరికరాలు అందిస్తామన్నారు. సర్వేలో సహిత విద్య రిసోర్సు పర్సన్లు ఎన్. శ్రీరమ్య, అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై జొన్న విత్తనాల పంపిణీ

నాగాయలంక, మే 23 (ఆంధ్రజ్యోతి) : పాడిరైతులకు జొన్న విత్తనాలను రాయితీపై పంపిణీ చేస్తున్నట్లు జిల్లా పశువైద్యశాఖ అధికారి డాక్టర్ చిన నరసింహులు తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో 1000 కేజీల జొన్నలు అందుబాటులో ఉన్నాయన్నారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన జొన్న విత్తనాలను పంపిణీ చేశారు. ఐదు కిలోల బస్తా అసలు ధర రూ.460 కాగా, రూ.115లకే రాయితీతో రైతులకు అందజేస్తున్నారు. డా.సిహెచ్.సాయిమౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

బంటుమిల్లిలో కిశోరి వికాసం

బంటుమిల్లి, మే 23(ఆంధ్రజ్యోతి) : బంటుమిల్లి సమగ్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి సముద్రవేణి ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమం జరిగింది. సముద్రవేణి మాట్లాడుతూ, విద్య ఆవశ్యకత, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, బాల్య వివాహాలను వివరించారు. సెల్‌ఫోన్, టీవీలు ఎక్కువగా చూ డరాదని సూచించారు. సీహెచ్ నాగభవాని, ఆర్.నాగలక్ష్మి, రాజమ్మ, రజినీ, టి.లక్ష్మి, ఎండీ బషీరా, తదితరులు పాల్గొన్నారు.

పెడన కౌన్సిల్ సమావేశం నేడు

పెడన, మే 23 (ఆంధ్రజ్యోతి) : పెడన మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని కమిషనర్ మన్నం గోపాలరావు తెలిపారు. చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అజెండాలోని 35 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నీటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

నాగాయలంక, మే 23 (ఆంధ్రజ్యోతి) : అన్ని రెవెన్యూ గ్రామాల్లో నీటి పన్నుల వసూలును వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎం.హరనాథ్ వీఆర్వోలను ఆదేశించారు. కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు. నీటి పన్ను బకాయిలు రూ.2,17,69,666 ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి వారం రూ.36,28,278 వసూలు చేసి ఖజానాకు జమ చేయాలని కోరారు. ప్రతి వీఆర్వో తమ లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. డీటీ అబ్దుల్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడ బస్టాండ్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలి : వెనిగండ్ల

మచిలీపట్నం, మే 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం మచిలీపట్నంలో శుక్రవారం జరిగిన మినీ మహానాడులో నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు ప్రవేశపెట్టగా సమావేశానికి హాజరైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమోదించారు.

● గుడివాడ బస్టాండ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, గుడివాడ-కంకిపాడు రహదారి పనులు నాలుగు కిలోమీటర్ల మేర నిలిచి పోయాయని, ఆ ప్రాంతంలో రోడ్డును అభివృద్ధి చేయాలని, నందివాడలో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, గుడివాడలో సెజ్ ను ఏర్పాటుచేసి పారిశ్రామిక అభివృద్ధి జరిగేలా చూడాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీర్మానాలు ప్రవేశపెట్టారు.

● చినగొల్లపాలెం సముద్రపు అలల తాకిడికి కొట్టుకుపోతోందని, రక్షణ గోడ నిర్మాణం చేయాలని, చేనేత రంగాన్ని ఆదుకునేందుకు చేనేత సంఘాలకు బకాయిలను విడుదల చేయాలని, పూర్తిగా వ్యవసాయాధారంగా ఉన్న నియోజకవర్గంలో అన్ని డ్రెయినేజీలలో పూడికతీత పనులు చేయించేందుకు నిధులు విడుదల చేయాలని., జొన్నల రేవు వంతెన నిర్మాణం చేయాలని, ఆక్వాహబ్‌ను ఏర్పాటుచేయాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తీర్మానాలు ప్రవేశపెట్టారు.

● పామర్రు నియోజకవర్గంలో రహదారులను అభివృద్ధి చేయాలని, పేదలకు ఇళ్లస్థలాలు, గృహాలు మంజూరు చేయాలని, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా తీర్మానాలు ప్రవేశపెట్టారు.

యాదవ సామాజిక వర్గానికి జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి ఇవ్వాలి : పల్లపాటి

జిల్లా టీడీపీలో యాదవులకు సముచిత స్థానం దక్కలేదని, యాదవ సామాజికవర్గానికి చెందిన తనకు జిల్లా టీడీపీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని కోరుతూ టీడీపీ నాయకుడు పల్లపాటి వెంకటసుబ్రహ్మణ్యం మంత్రులు, శాసనసభ్యులకు మినీ మహానాడులో వినతి పత్రం అందజేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ రావు, జిల్లాకు చెందిన శాసనసభ్యులకు వినతిపత్రం అందించారు. గత 40 సంవత్సరాలుగా టీడీపీ బలోపేతం కోసం పనిచేస్తున్న తనకు జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన కోరారు.

మంత్రి రవీంద్ర బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలన

మచిలీపట్నం టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : జూన్ మొదటి వారంలో నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం రాత్రి పరిశీలించారు. అమరావతి గేట్‌తో పాటు బీచ్‌లో పార్కింగ్, ఫుడ్‌కోర్టుతో పాటు జలక్రీడలు, కబడ్డీ, వాలీబాల్ పోటీలకు అనువైన స్థలాలను మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా ఎస్పీ గంగాధరరావు పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మాజీ ఎంపీపీ, టీడీపీ రూరల్ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, డీఎస్పీ సిహెచ్ రాజా పాల్గొన్నారు.



బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్న మంత్రి రవీంద్ర



పాశ్వాపురంలో పుష్పయాగం, పరాసుపేటలో ఒంటెపై ఊరేగింపు, అశ్వారావుపాలెంలో హనుమాన్ చాలీసా పారాయణం , లక్ష గారెల అభిషేకం

ఆంజనేయస్వామికి విశేష పూజలు

మచిలీపట్నం టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : హనుమజ్జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆంజనేయస్వామికి కల్యాణం, పుష్పాభిషేకం, ఊరేగింపు నిర్వహించారు. భాస్కరపురంలోని త్రిశక్తి పీఠంలో శుక్రవారం రాత్రి వైభవంగా ఆంజనేయ స్వామి కల్యాణం నిర్వహించారు. స్వామి వారిని అంగరంగ వైభవంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుప్రసిద్ధ పరాసుపేట ఆంజనేయ స్వామి దేవస్థానంలో కల్యాణ మహోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి స్వామిని ఒంటి వాహనంపై ఊరేగించారు. నవగ్రహ యజ్ఞం జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి తిక్కిశెట్టి మోహనరావు పర్యవేక్షించారు. చావల సీతారామపవన్‌కుమార్, తిక్కిశెట్టి వెంకట సుబ్బారావు దంపతులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. **మోపిదేవి :** హనుమాన్ జయంతి మహోత్సవాల్లో భాగంగా కె.కొత్తపాలెంలో సువర్చలా సమేత ఆంజనేయస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు పులిపాక నరసింమమూర్తి ఆధ్వర్యంలో కల్యాణం శాస్త్రోక్తంగా జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు. **చల్లపల్లి :** శ్రీహనుమాన్ జయంతి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం దేవాలయాల వద్ద అన్నసమారాధనలు జరిగాయి. బస్టాండ్ సెంటరులోని శ్రీపంచముఖ అభయాంజనేయ స్వామి ఆలయం, నారాయణరావు నగర్ శ్రీఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నసమారాధన చేశారు. ఆలయ కమిటీ పెద్దల పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగ్గా, భక్తులు పెద్దఎత్తున అన్నప్రసాదాన్ని స్వీకరించారు. **బంటుమిల్లి :** హనుజ్జయంతి సందర్భంగా పాశ్వాపురం సువర్చలా సమేత ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం రాత్రి పుష్పయాగం అత్యంత వైభవంగా జరిగింది. అర్తమూరులో వీరంజనేయస్వామి కల్యాణ మహోత్సవం కనుల విందుగా జరిగింది. వేదపండితుల సమక్షంలో మంగళవాయిద్యాల నడుమ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి.

అవనిగడ్డ రూరల్ : అశ్వారావుపాలెం కోదండ రామాలయంలో అభయాంజనేయ స్వామికి లక్ష గారెలతో అభిషేకం చేశారు. గురుదేవులు అవధూతేంద్ర సరస్వతీ స్వామిజీ ఆశీస్సులతో అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో చేపట్టిన 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం శుక్రవారంతో ముగిసింది. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.